


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**మహిళల ఆర్థిక స్వావలంబన కూటమి ప్రభుత్వ లక్ష్యం**

- వారు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

5

# వన్ కప్! కోడ్!!





- సాంకేతిక ఆవిష్కరణలకు అరకు కాఫీ ఆజ్యం
- సీఎం చంద్రబాబు చమత్కార సమాధానం

అమరావతి (చైతన్య రథం): సాంకేతిక ఆవిష్కరణల వెనుక కీలకమైన 'కోడ్'కు అరకు కాఫీ కప్పు ప్రేరణ ఇస్తోందన్న అర్థంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టిన ఎక్స్ పోస్టు ఆసక్తి రేకెత్తిస్తోంది.

"గూగుల్ ఇండియాలో ఒక కప్పు, ఒక కోడ్‌తో కూడిన హార్డ్ అరకు కాఫీ సాంకేతిక ఆవిష్కరణలకు ఆజ్యం పోస్తున్నందుకు సంతోషంగా ఉంది" అంటూ ఓ ఔత్సాహికుడు పెట్టిన పోస్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించడం వైరల్‌గా మారింది.

"ఆంధ్రప్రదేశ్‌లోని పాడేరు నుండి నేరుగా సేకరించబడిన అరకు కాఫీ గింజలు.. హైదరాబాద్ గూగుల్ ఇండియా కార్యాలయంలో "నూగ్లర్ బ్లెండ్"గా దర్శనమిస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద టెక్ ఉత్పత్తుల వెనుక ఉన్న కోడ్‌ను మన ప్రపంచస్థాయి గిరిజన కాఫీ ఇంధనంగా మారుస్తుండటం చూసి గర్వంగా ఉంది" అని గజపతిరావవ్రు చింటు అనే ఔత్సాహికుడు పెట్టిన పోస్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తనదైన సమయస్ఫూర్తితో సమాధానమివ్వడం ఆసక్తికరమే!



## మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం చంద్రబాబు

2

ఎమ్మిగనూరు ప్రమాదంపై

## సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

- తక్షణం క్షతగాత్రులను ఆదుకోవాలంటూ ఆదేశాలు
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించిన సీఎం

2

# శ్రీలంకలో చిక్కుకున్న ఏపీ వాసులు

- స్పందించిన మంత్రి లోకేష్
- రాష్ట్రానికి రప్పించేందుకు చర్యలు



అమరావతి (చైతన్యరథం): దిత్వా తుపాను కారణంగా శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులను స్వదేశానికి రప్పించేందుకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టారు. కొలంబో, చైన్నై అధికారులతో తక్షణమే సమన్వయం చేసుకోవాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. శ్రీలంకలో చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సాయాన్ని అందించాలన్నారు.

తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ ప్రాంతాలకు చెందిన 25 మంది తెలుగు పర్యాటకులు ఏడు రోజుల పర్యటన నిమిత్తం శ్రీలంకకు వెళ్లగా తుపాను కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. తమను స్వదేశానికి తీసుకురావాలని మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. విమానాలూ రద్దయ్యాయని తెలిపారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంంంంంటున్న తెలుగు ప్రజల విజ్ఞప్తిపై మంత్రి లోకేష్ వెంటనే స్పందించారు. వారికి అవసరమైన సాయం అందించాలని, త్వరితగతిన భారత్‌కు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం




- కేంద్రమంత్రి పెమ్మసాని, రాష్ట్రమంత్రి నారాయణ స్పష్టీకరణ
- సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం

4

# తుపానుపై అప్రమత్తంగా ఉండాలి

- ❑ ప్రాణ నష్టం ఉండొద్దు, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోండి
- ❑ ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయాలి
- ❑ కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలి
- ❑ దిత్వా తుపానుపై అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత

3




## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

- ఇచ్చిన మాట మేరకు సూపర్ సిక్స్ హామీలు అమలు
- ముఖ్యమంత్రి సహాయ నిధి, కార్యకర్తల సంక్షేమ నిధితో అండ
- ఐదేళ్లు సంక్షేమం పేరుతో దగా చేసిన జగన్ రెడ్డి
- మచిలీపట్నం గ్రీవెన్స్‌లో మంత్రి కొల్లు రవీంద్ర

5

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తాం
- 51 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం
- ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు
- రూ.2300 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

5

## నాపై సాక్షి తప్పుడు ప్రచారం

- చేతనైతే రాజకీయంగా నన్నెదుర్కోండి
- కానీ నా కొడుకు జోలికి వస్తే ఊరుకోను
- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టీకరణ

6

## ఎమ్మిగనూరు ప్రమాదంపై
# సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి




- తక్షణం క్షతగాత్రులను ఆదుకోవాలంటూ ఆదేశాలు
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించిన సీఎం

అమరావతి (చైతన్య రథం): కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కోటేకల్ వద్ద రెండు కార్లు ఢీకొనడంతో ఐదుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షత గాత్రులను ఆదోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రోడ్డు ప్రమాద ఘటన సమాచారం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి వైద్యసాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు ఘటనాస్థలికి వెళ్లారు. ప్రమాద స్థలిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా పరిశీలించారు.

# మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

### మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మూడు ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరి లోని కేంద్ర పార్టీ కార్యాలయానికి హాజరైన సందర్భంలో..సీఎం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. “క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం. రాజధాని రైతులనుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయి. భూత్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూసమీకరణ ఉపయోగాలను వారికి వివరించా. అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం” అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. దివ్యాంగుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి.. సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. వినతులతో వచ్చిన వారందరి వద్దకు ముఖ్యమంత్రే స్వయంగా వెళ్లి అర్జీలు అందుకుని సావదానంగా వారి సమస్యలు విన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందించిన ప్రత్తిపాడుకు చెందిన సీహెచ్ పూర్ణచంద్రశర్మను సీఎం చంద్రబాబు అభినందించారు. అనంతరం పార్టీ నేతలతో కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.












# తుపానుపై అప్రమత్తంగా ఉండాలి

- ప్రాణ నష్టం ఉండొద్దు, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోండి
- ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయాలి
- కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలి
- దిత్వా తుపానుపై అధికారులతో సమీక్షలో హెూంమంత్రి అనిత






**Cyclonic Storm Ditwah**

| DATE UTC+5.5 | TIME | TYPE | WIND km/h | PRESSURE hPa |
|---|---|---|---|---|
| 1 Dec | 17:30 | R | 55 | Forecast |
| 1 Dec | 05:30 | R | 65 | Forecast |
| 30 Nov | 17:30 | C | 65 | Forecast |
| 30 Nov | 05:30 | C | 65 | Forecast |

అమరావతి (చైతన్యరథం): దిత్వా తుపాను తీవ్రతను అంచనా వేసి, ముందుగానే ప్రజలను అప్రమత్తం చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. బంగాళాఖాతంలో దిత్వా తుపాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో శనివారం మంత్రి సమీక్షించారు. తుపాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాల అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలని ఆదేశించారు. ఆది, సోమవారాల్లో ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్ష సూచన ఉందని అధికారులు వివరించగా, ఆయా జిల్లా కలెక్టర్లతో మంత్రి అనిత ఫోన్లో మాట్లాడారు. పటిష్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అలెర్ట్‌గా ఉండాలి. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలి. విరిగిన చెట్లు తొలగించడం, విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలి. భారీవర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలి. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హెూర్డింగ్స్ వద్ద ఉండరాదని ప్రజలకు మంత్రి అనిత సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

## 'దిత్వా' ప్రభావం..

# నేడు, రేపు భారీ వర్షాలు

**- నేడు దక్షిణకోస్తా తీరానికి చేరువలో తుపాను**

అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుపాను ప్రభావంతో రానున్న రెండు రోజులు దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ శనివారం తెలిపారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర శ్రీలంక మీదుగా కొనసాగుతున్న దిత్వా తుపాను గంటకు 10 కి.మీ వేగంతో ఉత్తరం వైపునకు కదులుతోందని వెల్లడించారు. ఇది శనివారం రాత్రి 8 గంటల సమయానికి కారైకల్‌కి 120 కి.మీ., పుదుచ్చేరికి 220 కి.మీ, చెన్నైకి 330 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపారు. ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణిస్తూ ఆదివారం తెల్లవారుజామునకు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దానికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తాంధ్ర తీరాల సమీపంలోకి తుపాను చేరుకునే అవకాశం ఉందన్నారు. తమిళనాడు-పుదుచ్చేరి తీరప్రాంతం నుండి నైరుతి బంగాళాఖాతం వైపు ఆదివారం ఉదయానికి 50 కి.మీ, సాయంత్రానికి 25 కి.మీ కనీస దూరంలో కేంద్రీకృతమై ఉండే అవకాశం ఉందని వివరించారు. కోస్తాతీరం వెంబడి గంటకు 45-65 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న రెండు రోజులు వాతావరణ వివరాలు క్రింది విధంగా ఉండనున్నట్లు తెలిపారు.

**ఆదివారం:**

ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**సోమవారం:**

ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీవర్షాలు.. కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత ఆదేశాలనుసారం అత్యవసర సహాయక చర్యల కోసం కడపలో 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, వెంకటగిరిలో 3 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉంచామని వెల్లడించారు. విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి తుపాను గమనాన్ని పర్యవేక్షిస్తూ ప్రభావం చూపే జిల్లాల యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అలెర్ట్ చేస్తున్నామని పేర్కొన్నారు. స్టేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జిల్లాల్లో, మండలస్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని సూచనలు ఇచ్చామన్నారు.

ముందస్తుగానే ప్రభుత్వ శాఖల వారీగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై ఆదేశాలు జారీ చేశామన్నారు. సముద్రంలో వేటకి వెళ్లిన మత్స్యకారులని వెనక్కి రప్పించామని, భారీవర్షాల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. ప్రజలను హెచ్చరిక సందేశాలు పంపిస్తున్నామన్నారు. భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## అధికారులు అలర్ట్‌గా ఉండాలి

**- ఫ్లాష్ ఫ్లడ్స్ హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి**

**- దిత్వా తుపానుపై సమీక్షలో ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**



అమరావతి (చైతన్యరథం): దిత్వా తుపాను నేపథ్యంలో రాబోయే 2 - 3 రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆర్ అండ్ బి శాఖ దక్షిణ కోస్తా, రాయలసీమ ఉన్నతాధికారులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. తుపాను ప్రభావంపై శాఖ ఉన్నతాధికారులతో శనివారం ఆర్ అండ్ బీ శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి సమీక్షించారు.

రాబోయే 24 గంటల్లో నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్స్ ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో రోడ్లకు గండ్లు పడటం, కోతకు గురికావడం వంటి అంశాలపై దృష్టి పెట్టడంతో పాటు, అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఫ్లాష్ ఫ్లడ్స్ కారణంగా కాలువలు, వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం పొంచి ఉన్న క్రమంలో వాహనదారులు, ప్రజలను అప్రమత్తం చేసేలా రహదారులు, వంతెనలపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. బలహీనంగా ఉన్న కల్వర్టులు, వంతెనలు, కోతకు గురయ్యే అవకాశం ఉన్న రహదారుల విషయంలో ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

రహదారులు దెబ్బతింటే.. ప్రయాణికులకు, ప్రజా రవాణాకు అంతరాయం కలగకుండా.. రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా.. సాధ్యమైనంత వేగంగా పునరుద్ధరణ పనులు చేపట్టాలన్నారు. తీవ్ర గాలులతో రహదారులపై విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగి పడిపోతే రాకపోకలకు అంతరాయం కలగకుండా, వెనువెంటనే వాటిని తొలగించేందుకు తగిన ముందస్తు ఏర్పాట్లు చేయాలి. రాబోయే 72 గంటల పాటు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి జనార్దన్ రెడ్డి ఆదేశించారు.

## అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి కొనసాగింపు

**- రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం**

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగిస్తూ మంత్రివర్గ ఉపసంఘం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ.. రాష్ట్ర పురోగతికి వినూత్న విధానాలతో సేవలందిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా రాయచోటి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లా ఏర్పాటు నిర్ణయం స్థానికుల దీర్ఘకాల డిమాండ్‌ను నెరవేర్చడమే కాకుండా, మరింత వేగవంతమైన పాలనకు దోహదం చేస్తుందని అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి, సంక్షేమం మరింతగా ప్రజలకు చేరువయ్యేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా ప్రజల కోసం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాయచోటిని కేంద్రంగా చేసుకుని రానున్న రోజుల్లో మరింత పారదర్శక పరిపాలన, వేగవంతమైన సేవలందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలు కూడా గమనిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

## నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

సింగరాయకొండ (చైతన్యరథం): నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని కాంట్రాక్టు సంస్థలను, అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శనివారం ప్రకాశం జిల్లా సింగరాయకొండలో మంత్రి డీఎస్‌బీవీ స్వామి పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఎస్సీ సంక్షేమ వసతి గృహం, చేపల మార్కెట్ పనులను మంత్రి పరిశీలించారు. పనులను పరిశీలించిన మంత్రి... నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని మంత్రి డీఎస్‌బీవీ స్వామి తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా 'సర్గమ్ 2025'

## - నేవీ డే సన్నాహక కార్యక్రమాల్లో అలరించిన నేవీ బ్యాండ్

విశాఖపట్నం (చైతన్యరథం): డిసెంబర్ 4వ తేదీన జరిగే నేవీ డే ఉత్సవాలకు ముందస్తుగా తూర్పు ప్రాంత నావికాదళ కమాండ్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన సర్గం 2025 – ఇండియన్ నేవల్ సింఫనిక్ ఆర్కెస్ట్రా కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శనివారం సాయంత్రం విశాఖలోని సముద్రిక ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్‌కి విశాఖపట్నం విమానాశ్రయంలో నేవల్ ఆఫీసర్లు రజనీష్ శర్మ, కిషోర్, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, వంశీ కృష్ణ యాదవ్, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా ఈస్టర్న్ నావల్ కమాండ్ లోని శౌర్య అతిథి గృహం చేరుకున్నారు. ఉప ముఖ్యమంత్రితో విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సమావేశమయ్యారు. అనంతరం కార్యక్రమ వేదిక సముద్రిక వద్దకు చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు చీఫ్ అడ్మిరల్ సంజయ్ భల్లా, ఆయన సతీమణి ప్రియా భల్లా స్వాగతం పలికారు.

**అలరించిన నేవీ బ్యాండ్**

సర్గం 2025లో భాగంగా తూర్పు ప్రాంత నావికాదళ సింఫనీక్ బ్యాండ్ లయబద్ధంగా చేసిన సంగీత విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మ్యూజిక్ కంపోజర్, ఈస్ట్రన్ నావెల్ కమాండ్ బ్యాండ్ డైరెక్టర్ సతీష్ ఛాంపియన్, ఈస్ట్రన్ నావెల్ బ్యాండ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో సంగీత విన్యాసాల కార్యక్రమం జరిగింది. దేశభక్తి గీతాలు, హిందీ పాటలతో పాటు ఎన్విరాన్మెంట్ సంబంధిత అంశాలపై కూడా ఈస్ట్రన్ నేవీ బ్యాండ్ సంగీత ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. సుమారు గంటకు పైగా సాగిన ఈ సంగీత విన్యాసాలు అందరినీ సమ్మోహితం చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా లయన్ కింగ్ మ్యూజిక్ మెమొంటోను శరత్ కుమార్ సింగ్ బాబుకి అందజేశారు. తూర్పు ప్రాంత నావికాదళ కమాండ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా చేతుల మీదుగా ముఖ్యఅతిథి పవన్ కళ్యాణ్ టోకెన్ ఆఫ్ రెమెంబెన్స్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ పాల్గొన్నారు.



# రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

- **కేంద్రమంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి నారాయణ స్పష్టీకరణ**
- **సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం**



అమరావతి (చైతన్యరథం): రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం శనివారం జరిగింది. అమరావతిలోని సీఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కమిటీ సభ్యులు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో పాటు రాజధాని రైతు కమిటీ సభ్యులు, సీఆర్డీఏ అధికారులు హాజరయ్యారు. జరీబు–మెట్ట భూములు, గ్రామ కంఠాలు, అసైన్డ్, లంక భూముల అంశంపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ రాజధాని గ్రామాల్లో 38 వేల మందికి ఇంతకుముందు హెల్త్ కార్డులు ఇచ్చామని, 10 వేల మంది ఇప్పటికే లబ్ధి పొందారని తెలిపారు. గ్రామాల్లో తిరిగి ఒక నెలలోగా పింఛన్లు, హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. 400 కేవీ, 200 కేవీ లైన్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచామన్నారు. 400 కేవీ లైన్లు వచ్చే ఏడాది అక్టోబర్ 8 నాటికి పూర్తవుతాయన్నారు. ప్లాట్లకు సంబంధించి వీధి పోటు సమస్యపై రైతులు ఇబ్బంది పడుతున్నారు. అలా లేకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించాం. భూ సమీకరణకు రాని గ్రామాల్లో సేకరణ దిశగా ముందుకెళ్తున్నాం. కోర్టులో కేసులు వేసిన వారితో మంత్రి నారాయణ మాట్లాడారు. కొందరు రైతులు కేసులు వెనక్కి తీసుకున్నారు. ప్లాట్ల కేటాయింపు విషయంలో కొందరికి సమస్యలు వచ్చాయి. కేసులు పరిష్కారమయ్యే వరకు రైతులు ఓపిక పట్టాలి. రైతుల హెల్త్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తాం.. నెల రోజుల్లో హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించాం. వెంకటపాలెంలో హైటెన్షన్ లైన్ల భూ సేకరణ సమస్య ఉంది. గ్రామ కంఠాలు, జరీబు భూముల సమస్యపై క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తాం. నిబంధనలు ఉల్లంఘించి గ్రామకంఠాల్లో ప్లాట్లు పొందిన వారి నుంచి వెనక్కి తీసుకుంటాం. కలెక్టర్, ఉన్నతాధికారులు దీనిపై కార్యాచరణ రూపొందించారని పెమ్మసాని తెలిపారు.

**అసైన్డ్‌పై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం: మంత్రి నారాయణ**

రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు ఇస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. గ్రామ కంఠాలలో ప్లాట్ లు పొందిన వారు నిబంధనల ప్రకారం తీసుకున్నారా లేదా అనేది పరిశీలిస్తాం. రోడ్డు శూల ఉన్న ప్లాట్ లు వెరిఫై చేసి మార్చేలా చర్యలు తీసుకుంటాం. అసైన్డ్ భూముల సమస్యపై ప్రత్యేకంగా కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రాజధాని గ్రామాల్లో ఆర్ అండ్ బీ రోడ్ల కోసం ఇళ్లు, స్థలాలు తొలగిస్తే యజమానులకు సీఆర్డీఏ తరపున టీడీఆర్ బాండ్లు జారీ చేస్తామన్నారు. గతంలో రైతు సోదరులందరూ 58 రోజుల్లో 34 వేలు ఎకరాలు ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చి ఎంతో సహకరించారు. రైతులకు వ్యక్తిగతంగా బెనిఫిట్ కావాలంటే నిబంధనల ప్రకారం అవకాశం ఉండదు. నిబంధనల ప్రకారం ఉంటే 100 శాతం న్యాయం చేస్తాం. డిసెంబర్ 3 న కోర్టు కేసులు విత్ డ్రా అయితే వెంటనే భూసేకరణకు వెళ్తాం. రైతులు ముందుకు వస్తే ఇప్పటికీ భూ సమీకరణకు అవకాశం ఉందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- **పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తాం**
- **51 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం**
- **ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు**
- **రూ.2300 కోట్లు రైతుల ఖాతాల్లో జమ**
- **పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్**



చెరుకుపల్లి (చైతన్యరథం): వరి పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. శనివారం బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం, నడింపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వరి ధాన్యం పండించిన రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.

రైతుల పడ్డ కష్టానికి తగిన భరోసాను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం వరి ధాన్యం కొనుగోళ్లలో చరిత్ర సృష్టించనున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.2300 కోట్లు రైతుల బ్యాంక్ ఖాతాలకు జమచేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. రైతులు దళారులను నమ్మకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు ధాన్యం అమ్మకాలు చేసుకోవాలని మంత్రి సూచించారు. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేసేలా వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 75 కిలోల బస్తాకురూ. 1792 రూపాయలు మద్దతు ధర చెల్లిస్తుందన్నారు.

**అసత్య ప్రచారాలను రైతులే తిప్పికొట్టాలి**

కొన్ని పార్టీల నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, రైతులు అలాంటి వారి ఆటలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయంగా అసత్యాలు ప్రచారం చేస్తున్న వారికి రైతులే సమాధానం చెప్పాలన్నారు. మూడు నెలల్లో కొనుగోలు ప్రక్రియ జరగాల్సి ఉండగా, వాతావరణంలో వచ్చిన మార్పులతో రైతుల ఆందోళనను గుర్తించి ముందుగానే ధాన్యం సేకరిస్తున్నామన్నారు. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించి చర్యలు తీసుకుంటున్న విషయం రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. వర్షాల నుంచి రైతులను ఆదుకునేందుకు రైతు సేవా కేంద్రాల ద్వారా టార్పాలిన్ పట్టాలు అందజేస్తున్నామని తెలిపారు. రైతుల కోసం సివిల్ సప్లయిస్ శాఖ అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు.

ఈ సందర్భంగా కొంత మంది రైతులకు మంత్రి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతులమీదుగా టార్పాలిన్ పట్టాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ ఎన్ రామలక్ష్మి, జిల్లా పౌర సరాఫరాల శాఖ డీఎం వీ శ్రీలక్ష్మి, డీఎస్ఓ బాషా, ఇంచార్జి వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, మండల తహశీల్దార్ సీహెచ్ పద్మావతి, ఎంపీడీఓ మహబూబ్ సుబాని, ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

- ఇచ్చిన మాట మేరకు సూపర్ సిక్స్ హామీలు అమలు
- ముఖ్యమంత్రి సహాయ నిధి, కార్యకర్తల సంక్షేమ నిధితో అండ
- ఐదేళ్లు సంక్షేమం పేరుతో దగా చేసిన జగన్ రెడ్డి
- మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): పేదలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుండి మంత్రి వినతులు స్వీకరించారు. 26 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 15.62 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 455 మందికి రూ. 5 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించినట్లు తెలిపారు. అదే సమయంలో పార్టీ కార్యకర్తలకు సంక్షేమ నిధి నుండి ఆర్థిక సాయం అందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ముగ్గురికి పార్టీ సంక్షేమ నిధి నుండి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించామని తెలిపారు. కరగ్రహారానికి చెందిన వల్లభనేని మస్తాన్, 13వ డివిజన్ రామానాయుడు పేటకు చెందిన పట్నాల సుబ్బారావు కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందినట్లు తెలిపారు. కష్టంలో ఉండే ప్రతి పేద వారికి అండగా నిలిచినపుడే అసలైన సంతృప్తి అన్నారు.

**చిత్తశుద్ధితో హామీల అమలు**

రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి రంగంలో అభ్యున్నతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలో కవర్ కాని చికిత్సలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందిస్తున్నాం.

వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నాం. ఎన్నికల్లో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను హామీ మేరకు అమలు చేసి చూపించాం. పేదలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. విశాఖ కేంద్రంగా రూ. 15 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. గూగుల్ రాకతో అదానీ, రిలయన్స్ కూడా డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకొచ్చాయని మంత్రి రవీంద్ర తెలిపారు.

**రాద్ధాంతం చేయాలనుకుని బోర్లా పడ్డారు**

మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతలు రాద్ధాంతం చేయాలనుకుని బొక్కబోర్లా పడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనా కాలంలో మెడికల్ కాలేజీలు పూర్తి చేయకుండా కమీషన్లు దండుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు పూర్తి చేయాలని నిర్ణయించింది. మెడికల్ విద్య, వైద్యంలో ఎక్కడా రాజీ పడకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల్ని రెచ్చగొట్టి కాలం నెట్టుకు రావాలనుకునే జగన్ రెడ్డి లాంటి అరాచక శక్తులకు బుద్ధి చెబుతామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

కార్యక్రమంలో బీజేపీ ఇంఛార్జి సోడిశెట్టి బాలాజీ, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ లంకె నారాయణప్రసాద్, టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, క్లస్టర్ ఇంఛార్జి పల్లపాటి సుబ్రహ్మణ్యం, టౌన్ పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల అనిల్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణ, పిప్పళ్ల వెంకన్న, టౌన్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఇలియాస్ బాషా, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణికుమార్, మండలపార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబన కూటమి ప్రభుత్వ లక్ష్యం

- వారు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయం
- శిక్షణా కార్యక్రమాలు, రుణాలు, సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం
- రాజకీయాలకతీతంగా అర్హులైన మహిళలందరికీ సంక్షేమ పథకాలు
- కొండపి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో త్వరలో అన్న క్యాంటీన్లు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



సింగరాయకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. శనివారం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం సింగరాయకొండ కాకతీయ కన్వెన్షన్ హాల్లో డీఆర్‌డీఏ వెలుగు ఆధ్వర్యంలో మెగా రుణమేళా, యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ప్రారంభించారని చెప్పారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో జీవించే విధంగా ముఖ్యమంత్రి అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నారన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం, మత్స్యకార భరోసా, అన్నదాత సుఖీభవ, తదితర హామీలన్నీ అమలు చేశామన్నారు. అర్హత గల ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కొండపి నియోజకవర్గంలో డీఆర్డీఏ వెలుగు ద్వారా మహిళలకు 105 కోట్ల రూపాయల మేర రుణాలు అందించామన్నారు.. కొండపి నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులందరికి గృహాలు మంజూరు చేస్తామని చెప్పారు. కొండపి నియోజకవర్గంలో 45 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బీ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో పంచాయతీరాజ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొండపి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో త్వరలో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో తాగునీరు, సాగునీటి సమస్యలు పరిష్కరించడానికి పాలేరుకు వెలుగొండ ప్రాజెక్ట్ కాలువ అనుసంధానం చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కొండపి నియోజకవర్గానికి తాగునీరు, సాగునీరు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్‌ను మంత్రి కోరారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు, సింగరాయకొండ, పొన్నలూరు మండలాలకు చెందిన స్వయం సహాయక మహిళలకు 80.35 కోట్ల రూపాయల మెగా చెక్కును మంత్రి అందజేశారు. టంగుటూరు, సింగరాయకొండ మండలాలకు సంబంధించిన స్వయం సహాయక సంఘాల మహిళలకు 25 కోట్ల రూపాయల మేర యూనిట్ల శాంక్షన్ లెటర్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ, ఒంగోలు రెవిన్యూ డివిజన్ అధికారి లక్ష్మీప్రసన్న, తహసిల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# పిన్నెల్లి సోదరుల పాపం పండింది

**- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

అమరావతి (చైతన్యరథం): బడుగు బలహీన వర్గాలను హింసించి, హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులు పిన్నెల్లి సోదరుల పాపం పండిందని పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని కన్నూమిన్నూ కానకుండా పేట్రేగిపోయిన అరాచక శక్తి పిన్నెల్లి కుటుంబం అని ధ్వజమెత్తారు. మాచర్ల నియోజకవర్గాన్ని రావణకాష్టంలా మార్చేసి, తాలిబన్లలా ప్రతిపక్షాలు, ప్రజలపై దారుణ దమనకాండకు తెగబడ్డ దౌర్జన్యకారులు పిన్నెల్లి సోదరులు. మాచర్ల నియోజకవర్గాన్ని ఆటవిక రాజ్యంలా, అరాచకాలకు అడ్డాగా మార్చేసుకున్నారు. సహజ వనరులన్నింటినీ దోచుకున్నారు. పెద్ద మాఫియానే నడిపించారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం లేకుండా నిర్మూలించాలన్నట్లుగా బరితెగించారు. వారి దమనకాండకు ఎందరో తెదేపా కార్యకర్తలు దారుణ హత్యకు గురయ్యారు. జగన్‌మోహన్‌రెడ్డి అండతో వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని పేట్రేగిపోయారు. మాచర్లలో ఐదేళ్ల పాటు పిన్నెల్లి రాజ్యాంగం, చట్టమే అమలైంది. అక్రమ వ్యాపారాలు, భూదందాలు, గనుల అక్రమ తవ్వకాలతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారు. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేశారు, సీఐపైనే హత్యాయత్నం చేసి బరితెగించారు. ఐదేళ్ల పాటు మాచర్ల, గురజాల, నరసరావుపేట ప్రాంతాలను తమ వ్యక్తిగత జాగీరుగా మార్చుకుని, బడుగు-బలహీన వర్గాల ప్రజల గొంతు నొక్కి, రక్తం తాగిన ఈ ఇద్దరు నరరూప రాక్షసులు నేడు చట్టం ముందు అడ్డంగా దొరికిపోయారు. వంద గొడ్లు తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకూలిందన్న సామెత పిన్నెల్లికి అతికినట్లుగా సరిపోతుంది. చేసిన పాపాలు ఊరికే పోతాయా అన్నట్లుగా పిన్నెల్లి సోదరులు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లను సుప్రీంకోర్టు తాజాగా కొట్టివేసింది. ఇక వీళ్లకు జైలు శిక్ష తప్పదు. మాచర్ల ప్రజలు ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయం దగ్గరలోనే ఉందని ఒక ప్రకటనలో జూలకంటి బ్రాహ్మానందరెడ్డి పేర్కొన్నారు.



# నాపై సాక్షి తప్పుడు ప్రచారం



- చేతనైతే రాజకీయంగా నన్నెదుర్కోండి
- కానీ నా కొడుకు జోలికి వస్తే ఊరుకోను
- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): తనను రాజకీయంగా ఎదుర్కోలేకనే తన కుమారుడి జోలికి వస్తున్నారని, ఇది రాక్షసానందం తప్ప మరొకటి కాదని మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పత్రిక కావాలనే తనను టార్గెట్ చేస్తూ తప్పుడు రాతలు రాస్తోందని తీవ్రంగా విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ..తనను ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదుర్కొంటానని.. మా కుమారుడి జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మార్ఫింగ్ వీడియోలతో మమ్మల్ని బెదిరించాలని చూస్తున్నారా అని మండిపడ్డారు. గతంలో విజయవాడలో పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటే.. తిరుపతిలో చిందులు అని ఇష్టం వచ్చినట్లు రాశారు. కేసు పెడితే నా కాళ్లు పట్టుకొని బతిమిలాడుకొని క్షమాపణలు చెప్పారని గుర్తుచేశారు. స్వయంగా జగన్మోహన్ రెడ్డి చెల్లి షర్మిలనే.. వారి తండ్రికి పుట్టలేదంటూ ఆమె వ్యక్తిత్వ హననం చేసి, ఆమె గురించి అంత దారుణంగా రాసిన సాక్షి పత్రికలో నాలాంటి వాళ్ల గురించి రాయరని ఎలా అనుకుంటున్నారు. వాళ్లకు తల్లి, చెల్లి బేధం ఉండదు అందుకే తప్పుడు వార్తలు రాసి తనను బజారుకి ఈడ్చాలనుకుంటున్నారని మంత్రి సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు.

**అద్భుత రాజధానిగా అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని తిరిగి అభివృద్ధి చేయాలనే నిర్ణయంతో రాష్ట్ర ప్రజల్లో కొత్త ఉత్సాహం వచ్చిందన్నారు. ఐదేళ్ల పాటు రాజధాని ఏదో తెలియని సందిగ్ధత ఉండేదని, కానీ ఇప్పుడు అమరావతి అని గర్వంగా చెప్పుకునే స్థాయికి వచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రూ.250 కోట్లతో నిర్మించిన సీఆర్డీఏ ఆఫీస్ నుంచే అధికారిక కార్యకలాపాలు మొదలయ్యాయని, అమరావతి అద్భుత నగరంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజన్, మంత్రి నారా లోకేష్ కృషి కీలకం అని ప్రశంసించారు. లోకేష్ విదేశాల్లో పర్యటించి పెట్టుబడిదారులను తీసుకురావడం వల్లే వైజాగ్‌కు గూగుల్ లాంటి సంస్థ వచ్చిందని, దీనితో ఏపీ యువత ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌ను తీసుకొచ్చి హైటెక్ సిటీని అభివృద్ధి చేసినట్లే, ఇప్పుడు మన రాష్ట్రంలో కూడా అదే తరహా అభివృద్ధి మొదలైందన్నారు. వైజాగ్ సీఐఐ సదస్సులో కుదిరిన రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడుల అమలును పర్యవేక్షించే బాధ్యతను ఆయా శాఖలకు ముఖ్యమంత్రి అప్పగించారని, వాటిని పూర్తి చేసి అమరావతిని రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అలాగే గతంలో అనంతపురంలో కియా పరిశ్రమ తీసుకొచ్చి వేలాది ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. అందరి రాజధానిగా అమరావతి రూపొందుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాల సీతారామన్ 15 బ్యాంకుల కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. అమరావతిని అభివృద్ధి చేయడానికి అవసరమైతే వందల కోట్లు ఖర్చు చేయాలని చెప్పడం, పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేయాలని చెప్పడం శుభపరిణామమని, కేంద్ర సహకారం ఉంటే రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. 50 వేలకు పైగా ఎకరాల భూములు రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చిన రైతులకు మంత్రి చేతులెత్తి నమస్కరించారు. ఇంతటి గొప్ప రైతులు ప్రపంచంలో ఎక్కడా లేరని, అందుకే మన రాష్ట్రాన్ని అన్నపూర్ణ అని అంటారని కొనియాడారు. చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాగా ముందుకు వెళు_న్నాయని, మంచి నాయకుడు ఉంటే ప్రజలందరికీ మంచి బుద్ధులు పుడతాయన్నారు. ప్రస్తుతం కరెంటు ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతున్నాయని, ప్రజల మీద భారం వేయకుండా జీఎస్టీని తగ్గించడం వంటి చర్యలను ప్రభుత్వం తీసుకుంటోందని, దీనివల్ల అనేక వస్తువుల ధరలు కూడా తగ్గాయని తెలిపారు.

**సాలూరు అభివృద్ధికి కృషి**

తన సొంత సాలూరు నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో సహకారం అందిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ స్వయంగా వచ్చి మారుమూల గిరిజన గ్రామాల్లో రోడ్లకు శంకుస్థాపన చేశారని చెప్పారు. డోలీ మోతలు తగ్గిస్తున్నామని, అలాగే గత ప్రభుత్వంలో నిధులు లేక నిలిచిపోయిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు తెచ్చి పూర్తి చేశామని, వచ్చే నెలలో ప్రారంభించనున్నామని తెలిపారు. ఎస్టీ మంత్రిగా గతంలో నిలిచిపోయిన 18 పథకాలన్నిటినీ ఒక్కొక్కటిగా తిరిగి అమలు చేస్తున్నామన్నారు. హాస్టల్స్‌లో ఆర్ఓ ప్లాంట్లు, మంచి ఆహారం, యూనిఫామ్స్, మౌలిక వసతులు కల్పిస్తూ గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఆమె వివరించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మా కార్యకర్తలపై అనేక కేసులు పెట్టారు, హౌస్ అరెస్ట్‌లు, అణచివేతలకు గురిచేశారు. తనపై, తన పిల్లలపై కొందరు చేస్తున్న వ్యక్తిగత ఆరోపణలను మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా మంత్రులను సాక్షి పేపరు టార్గెట్ చేసిందని విమర్శించారు. గతంలో సాలూరు నియోజకవర్గంలో మూడుసార్లు గెలిచిన వైసీపీ ఇప్పుడు టీడీపీ గెలవటంతో రాజకీయంగా ఎదుర్కొనలేక తన బిడ్డలపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే పోలీసులు, సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేశామని, తన వ్యక్తిగత సిబ్బందిని కూడా పక్కన పెట్టి నిష్పాక్షిక విచారణకు ఆదేశించామని తెలిపారు. వారం, పది రోజుల్లో నిజానిజాలు బయటపడతాయని, అప్పుడు చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేని వారు తన పిల్లలను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోనని మంత్రి ఘాటుగా హెచ్చరించారు.



## ఉన్నత స్థానాలకు పేద విద్యార్థులు

- అదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం
- కష్టపడి చదివి తల్లిదండ్రులు కలలు నెరవేర్చాలి
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

సింగరాయకొండ (చైతన్యరథం): పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఉద్బోధించారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్లు, వంటగది పరిశీలించారు. పాఠశాలలో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ..... పేద విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేశాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉమ్మడి జిల్లాకు ఒక వైద్యాధికారిని నియమించాం. పాఠశాలలు, వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందిస్తున్నాం. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు కలలు నెరవేర్చాలి. పేద విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి డా. స్వామి అన్నారు.

## బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా కూటమి పాలన

- బీసీ పిల్లల చదువుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ప్రాధాన్యత
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాలన సాగిస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. దొమ్మర సామాజిక వర్గీయులను దొర వంశగా సంబోధించాలని పేర్కొంటూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయటంతో ఈ మేరకు ఆ సామాజిక వర్గీయులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రి సవితను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. వాల్మీకి, వడ్డే ఓబన్న, సర్దార్ గౌతు లచ్చన్న జయంతులను రాష్ట్ర పండుగలుగా నిర్వహించామన్నారు. శాశ్వత రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతిని నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఈ క్రమంలోనే దొమ్మరల ఆత్మగౌరవం పెంపొందించేలా ఆ సామాజిక వర్గీయులను దొర వంశంగా పేర్కొంటూ జీవో జారీచేశామన్నారు. బీసీ భవన్ల నిర్మాణానికి నిధులు వెచ్చిస్తున్నామన్నారు. అమరావతిలో అన్ని కులాలకు భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహా గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత బడ్జెట్‌లో బీసీల అభ్యున్నతి కోసం రూ.47 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించామన్నారు. త్వరలోనే బీసీ కుల వృత్తులకు ఆర్థిక దన్ను లభించేలా ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ఈ పథకం ద్వారా బీసీ కుల వృత్తిదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తామని మంత్రి సవిత తెలిపారు.

**బీసీ బిడ్డల విద్యకు అధిక ప్రాధాన్యత**

బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే బీసీ అభ్యర్థులకు రెండో విడత ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్‌ను వచ్చే నెల 14వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇలా బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అంతకుముందు మంత్రి సవితతో దొమ్మర (దొర వంశ సామాజిక వర్గీయులు) మాట్లాడుతూ, దూషణలు, ఘర్షణల సమయంలో తమ కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం వల్ల తమ సామాజిక వర్గీయులు ఎంతగానో కుమిలిపోయేవారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే విషయం ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. అధికారంలోకి రాగానే, దొమ్మరకు బదులు గౌరవప్రదంగా సంభోదించేలా జీవో తీసుకొస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, దొర వంశం(దొమ్మర)గా పేర్కొంటూ కూటమి ప్రభుత్వం జీవో తీసుకురావడంపై వారు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం మంత్రి సవితను కలిసిన దొర వంశ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొర వంశ(దొమ్మర) సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రన్న సంకల్పం.. రైతే రాజు!

## కూటమి హయాంలో పంచసూత్రాలతో సాగుకు స్వర్ణయుగం

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చింది చంద్రన్న. రైతు కుటుంబాలకు రెట్టింపు ఆదాయం వచ్చేలా నిర్మాణాత్మక అభివృద్ధిని సాధిస్తున్నదీ చంద్రన్నే. పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, సాగు పద్ధతులు, డ్రిప్-స్ప్రింక్లర్‌వంటి ఆధునిక సాంకేతిక సేద్యాన్ని అందుబాటులోకి తెచ్చి, దిగుబడి పెరిగేలా చర్యలు తీసుకుంటోంది -చంద్రన్న నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం. పంట నుంచి మార్కెట్ వరకు ప్రతి దశలో రైతుకు ప్రభుత్వ అండ ఉంటోంది. రైతు జీవితంలో స్థిరమైన ఆదాయ వనరుగా సేద్యాన్ని మార్చేందుకు కూటమి పటిష్టమైన ప్రణాళికలు అమలు చేస్తోంది. స్వర్ణాంధ్ర -2047నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు పెంచడం.. తలసరి ఆదాయాన్ని ప్రస్తుత రూ.2.68 లక్షలనుంచి రూ.58 లక్షలకు పెంచడం.. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటును 15శాతానికి చేర్చాలన్న లక్ష్యంలో భాగంగా.. సేద్యానికి పెద్ద పీట వేస్తోంది కూటమి ప్రభుత్వం. రైతు సంక్షేమం.. సాగులో సత్ఫలితాల సాధనకు పంచసూత్ర (నీటి భద్రత: వ్యవసాయానికి శాశ్వత పరిష్కారం; డిమాండ్ ఆధారిత వనరులు: లాభసాటి సాగుకు మార్గం; అగ్రిటెక్: స్మార్ట్ టెక్నాలజీతో రైతు ఆదాయం పెంపు; ఫుడ్ ప్రాసెసింగ్: పంటలకు విలువ జోడింపు; ప్రభుత్వంనుంచి మద్దతు: రైతుకు ఆర్థిక భరోసా) ప్రణాళిక అమలు చేస్తూ.. సాగుకు స్వర్ణయుగాన్ని ఆపాదిస్తోంది.



## వ్యవసాయరంగంలో వైసీపీ ప్రభుత్వం వర్సెస్ కూటమి ప్రభుత్వం

| అంశం | వైసీపీ వైఫల్యాలు (2019-24) | కూటమి చర్యలు (2024-25) |
|---|---|---|
| వ్యవసాయ వృద్ధి రేటు | 2019-24లో వ్యవసాయ వృద్ధి రేటు 10.22 శాతానికి పడిపోయింది. (2014-19లో 16.6శాతంతో పోలిస్తే). | 2024-25లో 15.41శాతం వృద్ధి రేటుతో రూ.5,17,482 కోట్ల జీవీఏ సాధించింది. 2025-26కి 16.74శాతం వృద్ధి రేటుతో రూ.6,02,728 కోట్ల జీవీఏ లక్ష్యం. |
| రైతు ఆత్మహత్యల ఎక్స్‌గ్రేషియా | రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో 3వ స్థానం. కౌలు రైతులది 2వ స్థానం. జగన్ పాలనలో 2024 జూన్‌లోపు 6 నెలల్లో 213మంది ఆత్మహత్యకు పాల్పడ్డారు. మానవహక్కుల నివేదిక, రైతు స్వరాజ్య వేదిక నివేదిక ప్రకారం ఐదేళ్లలో 2552మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అంటే ఏడాదికి సరాసరి 400మంది రైతుల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. | జూన్ 2024 తర్వాత కూటమి పాలనలో 16 నెలల్లో 128మంది రైతు ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. అంటే ఏడాదికి 100లోపుకే తగ్గించడమైనది. |
| ధాన్యం కొనుగోళ్లు | 2023-24 ఖరీఫ్, రబీతో కలిపి కేవలం 48 లక్షల టన్నుల ధాన్యం కొని, రూ.6 వేల కోట్లు మాత్రమే రైతులకు చెల్లించారు. రూ.1,674 కోట్లు బకాయిలుపెట్టి రైతులకు అన్యాయం చేశారు. 3 నెలల వరకు ధాన్యం నగదు జమ చేయలేదు. | 2024-25లో 55.79 లక్షల టన్నుల ధాన్యాన్ని రూ.12,857.59 కోట్ల విలువతో 7.68 లక్షలమంది రైతులనుండి కొనుగోలు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే రూ.1674 కోట్ల బకాయిలు జమ చేసింది. ధాన్యం నగదు 48 గంటల్లోనే రైతు ఖాతాలకు జమచేయడమైంది. |
| అన్నదాత సుఖీభవ | రైతు భరోసా కింద రాష్ట్ర నిధులనుండి ఒక్కో రైతుకు రూ.7,500 మాత్రమే ఇచ్చింది. కేంద్ర నిధులతో కలిపి రూ.13,500. | అన్నదాత సుఖీభవకు రాష్ట్ర నిధులే రూ.14వేలు. కేంద్ర నిధులతో కలిపి రూ.20,000. |
| కౌలు రైతుల లబ్ధి | కేవలం 1.43 లక్షల కౌలు రైతులకు రైతు భరోసా వర్తింపు. | 2024-25లో 9.13 లక్షల సీసీ ఆర్సీ కార్డులు కౌలు రైతులకు మంజూరు. 2024-25లో 10 లక్షల కార్డుల మంజూరు లక్ష్యం. ఈ పంట నమోదు పూర్తయిన తరువాత కౌలు రైతుల డేటా ధృవీకరణ చేసి రబీ పంట కాలంలో మొదటి విడత అన్నదాత సుఖీభవ రూ.10వేలు ఇవ్వబడుతుంది. రెండోవిడత మరో రూ.10వేలు కలిపి రూ.20 వేలు రాష్ట్ర నిధుల నుంచి ఇవ్వనున్నారు. |
| ప్రకృతి వైపరీత్యాలు -ఇన్‌పుట్ సబ్సిడీ | విపత్తుల సమయంలో జగన్ క్షేత్రస్థాయి పర్యటనలు లేవు. గాలిలోనే మొక్కుబడి పర్యటనలు. రైతులకు ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ రూ.1612 కోట్లు మాత్రమే. 9 తుఫానుల్లో రైతులు 20వేల కోట్లు పంట నష్టపోయారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 31మంది ప్రాణాలు పోవడానికి జగన్ నిర్లక్ష్యమే కారణం. | 2024-25 ఒక్క ఏడాదిలోనే 2.07 లక్షల రైతులకు రూ.310.30 కోట్ల సబ్సిడీ డీబీటీ ద్వారా జమ. వరి నష్టపరిహారాన్ని చంద్రబాబు రూ.20వేలుగా ఇవ్వగా.. జగన్‌రెడ్డి రూ.15,000కు కుదించారు. దీన్ని తిరిగి చంద్రబాబు కూటమి ప్రభుత్వం రూ.25,000కి పెంచింది. |
| పంటల బీమా పథకం | రూపాయికి బీమా అని చెప్పి మూడేళ్లపాటు ప్రీమియం చెల్లించకుండా మోసం. అసెంబ్లీలో అబద్ధాలు చెప్పి.. చంద్రబాబు నిరసన తర్వాత జీవో విడుదల చేసి రూ.590 కోట్లు జమ. మూడేళ్లపాటు రాష్ట్ర వాటా ఎగ్గొంట్టిందని లోక్‌సభలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ (29-07-2025) ప్రకటించారు. | 2024-25 తక్కువ ప్రీమియంతో బీమా. కేంద్రం-రాష్ట్రం సబ్సిడీ భరిస్తాయి. అన్ని ప్రధాన పంటలకు బీమా వర్తిస్తుంది. ఇప్పటికే 95శాతం ఈ క్రాప్ నమోదు. నవంబరు పూర్తయ్యేసరికి మిగతా 5శాతం పూర్తి. |
| మద్దతు ధరలు | పండించిన పంటలకు మద్దతు ధరలు లేక రైతులు రోడ్డునపడే పరిస్థితులు ఎదురయ్యాయి. | మామిడి -రూ.260 కోట్లు. పొగాకు -రూ.273 కోట్లు. కోకో -రూ.14 కోట్లు. కాఫీ -రూ.50/కేజీ, (ఎకరాకు రూ.5వేలు). మిర్చి -రూ.130 కోట్లు. టమాటా -రూ.12 కోట్లు. ఉల్లి -రూ.12/కిలో, రూ100కోట్లు. కూటమి సర్కారు మొత్తం రూ.800 కోట్లు జమ చేసింది. |
| రాయలసీమ డ్రిప్ ఇరిగేషన్ | డ్రిప్ ఇరిగేషన్ నిలిపివేత. రాష్ట్రం ర్యాంకు 1నుంచి 4కు పడిపోయింది. | డ్రిప్ ఇరిగేషన్ పునరుద్ధరణ. ఎస్సీ/ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీ. ఇతరులకు 50-90శాతం సబ్సిడీ. కోటి ఎకరాల ఉద్యాన సాగు లక్ష్యం. |
| వడ్డీలేని రుణాలు -పావలా వడ్డీ | లక్షపైన.. రూ.3 లక్షల వరకు రుణాలపై చంద్రబాబు అమలు చేసిన పావలా వడ్డీ పథకాన్ని రద్దు చేశారు. ఐదేళ్లలో (2019-24) మధ్య సున్నా వడ్డీకి ఖర్చు చేసింది కేవలం రు.283 కోట్లే. 2014-19 మధ్య సున్నావడ్డీ -పావలా వడ్డీకి చంద్రబాబు ఖర్చు చేసింది రూ.1719 కోట్లు. | లక్ష వరకు సున్నావడ్డీ రుణాలు. లక్ష నుండి 3 లక్షల వరకు పావలా వడ్డీతో రుణాలు తిరిగి ప్రవేశపెట్టారు. 2025 -26 బడ్జెట్‌లో రూ.250 కోట్లు కేటాయింపు. |
| సాగు ప్రాజెక్టులు | 2019-24 మధ్య రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేసి.. అందులో సాగునీటి ప్రాజెక్టులకు రూ.22 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. రాయలసీమకు రూ.2100 కోట్లు, ఉత్తరాంధ్రకు రూ.650 కోట్లు మాత్రమే వెచ్చించారు. ఇసుక మాఫియావల్ల అన్నమయ్య ప్రాజెక్టు గల్లంతై 31మంది ప్రాణాలు బలయ్యాయి. | 2024-25, 2025-26 బడ్జెట్‌లలో రూ.35 వేల కోట్లు కేటాయించడమైనది. రెండేళ్లలోనే రాయలసీమకు రూ.6613 కోట్లు ఖర్చు. ఉత్తరాంధ్రకు రూ.1176 కోట్లు ఖర్చు చేయడమైనది. 2014 -19 మధ్య రూ.7 లక్షల కోట్లు బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు రూ.72 వేల కోట్లు ఖర్చు చేయడమైనది. |
| పోలవరం | ఐదేళ్లలో 3.4శాతం మాత్రమే నిర్మాణం. | 86శాతం నిర్మాణ పనులు పూర్తి |

- టి. నిర్మలాజ్యోతి
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**●మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన...**

**●ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలను ప్రారంభించిన... ఎమ్మెల్యే బగ్గు**



సారవకోట (చైతన్యరథం): సారవకోట కేంద్రంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ప్రాణదాతలుగా నిలవాలని తెలిపారు. అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న అని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడి కారణంగా ప్రతి ఒక్కరూ వ్యాధుల బారిన పడుతున్నారని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. జెమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్యపరీక్ష నిమిత్తం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 24 గంటలు ప్రతి ఒక్కరు పని నిర్వహణలో నిమగ్నమై ఉంటారని అలాంటి వారు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంటుందన్నారు. ముందు స్థానం పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరీక్షించుకోవచ్చని అన్నారు. ఖర్చుతో కూడుకున్న పరీక్షలు నిమిత్తం ఉచితంగా అందించిన జేమ్స్ హాస్పిటల్ సిబ్బంది సేవలను కొనియాడారు. అనంతరం రక్తదానం చేసిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



ఇచ్ఛాపురం (చైతన్యరథం) : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని రైతన్నలు ఆర్థికంగా ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తేలుకుంచిలో శనివారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటా కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే వెంట జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కొసరరాజు నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ సంక్షేమంపై ప్రజలకు అవగాహన కల్పించాలి : పడాల భూదేవి




పాలకొండ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి కోరారు. కూటమి ఏడాదిన్నర పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, ఎన్నికల హామీలను 95 శాతం పూర్తి చేయడం హర్షణీయమన్నారు. శనివారం అరకు పార్లమెంట్ పరిధిలోని పాలకొండ నియోజకవర్గంలో నిర్వహించిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. నియోజకవర్గ టీడీపీ కమిటీల పునర్వ్యవస్థీకరణ, గ్రామ, మండల స్థాయి నాయకత్వ బలోపేతం, బూత్ కమిటీల పటిష్టీకరణపై విస్తృత చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ అధ్యక్షుడు కిడారి శ్రావణ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి అప్పల నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు సుమంత్ నాయుడు, సీనియర్ నాయకులు కొండబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... పాలకొండలో టీడీపీ బలోపేతంపై నాయకులు, కార్యకర్తలు దృష్టిసారించాలన్నారు. ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చాలన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి కొండపల్లి



విజయనగరం (చైతన్యరథం): రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని.. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం విజయనగరం జిల్లా గంట్యాడ మండలం రావివలస గ్రామంలో చేపట్టిన అన్నదాత సుఖీభవ, రైతున్న మీకోసం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయంపై అవగాహన పెంచుతూ రైతుల ఆదాయాన్ని పెంచేలా సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. ప్రధానంగా ఏటా ఒకే రకమైన పంటలు కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించడం ద్వారా తెగుళ్ల నివారణతో పాటు ఎక్కువ దిగుబడులను సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. ధాన్యం అమ్మకాలు చేపట్టిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గోపాలరాజు, టీడీపీ మండలాధ్యక్షుడు భాస్కరరావు, తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీవో రమణ మూర్తి, ఏడీఏ నాగభూషణం, విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొమరాడ మండల స్థాయి సమావేశం... పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కొమరాడ మండలంలో కుమ్మరి గుంట గ్రామంలో శనివారం మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామాల్లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో వంద శాతం కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులే విజయం సాధించాలని, గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించేలా చర్యలు చేపట్టి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పలు అంశాలపై శాసనసభ్యులు వారు నాయకులకు, కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విలువలతో రాజకీయాలు కూటమి ప్రభుత్వ ఆలోచన

**● వైసీపీ హయాంలో సీఎంఆర్ఎఫ్ కింద ఒక్క చెక్ అయినా ఇచ్చారా?**

**● 34మందికి రూ.25,37,483 సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేత**

**● రాజమహేంద్రవరం ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరిస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కష్టాల్లో ఉన్నవాళ్ళ విలువ తెలుసుకుని వాళ్ళను ఆదుకోవడం, విలువలతో కూడిన రాజకీయాలు చేయడం అనేది కూటమి ప్రభుత్వ ఆలోచన అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)స్పష్టం చేసారు. గత వైసిపి ప్రభుత్వానికి ప్రజల ఇబ్బందులు, సమస్యలు ఏమాత్రం పట్టలేదని ఆయన విమర్శించారు. అసలు ఆదిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు. స్థానిక తిలక్ రోడ్డు రెడ్డీస్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ కొత్తగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద 32మందికి చెక్కులు, రెండు ఎల్ ఓ సి లు కలిపి రూ 25,37,483 మంజూరు అయ్యాయని అన్నారు. వాటిని లబ్దిదారులకు అందజేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు సిటీ నియోజక వర్గంలో మొత్తం 341మందికి రూ 3,27,84,177 సీఎం ఆర్ ఎఫ్ చెక్కులిచ్చామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. చరిత్రలో అత్యధిక సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు ఇచ్చిన ఘనత తమదన్నారు.

కూటమి ప్రభుత్వంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దే చర్యలు ప్రారంభమయ్యాయని, అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌ల సమక్షంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీ అద్భుతంగా ఉందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఎమ్మెల్యేల కంటే విద్యార్థులు బాగా మాట్లాడారని, అలాగే ప్రతిపక్షం ఎలా ఉండాలో, ఎలా మాట్లాడాలో కూడా విద్యార్థులు చెప్పారని ఆయన అన్నారు. ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇవ్వాలే తప్ప అడిగితె రాదని అన్నారు. ఇక ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుతో విద్యార్థులకు నిర్వహించిన విలువల విద్యా సదస్సులో చాల మంచి విషయాలు బోధించారని, విద్యార్థులు కూడా ప్రశ్నలు వేసి సందేహాలు నివృత్తి చేసుకున్న తీరు బాగుందని ఆయన అన్నారు. ప్రజల్లో కూడా ఇలాంటి కార్యక్రమాల పట్ల ఆనందం వ్యక్తం అయిందని, కూటమి ప్రభుత్వ పనితీరుకి నిదర్శనమని ఆయన అన్నారు. జగన్ ఏ సమస్యపై పోరాడుతున్నాడో అర్థం కావడం లేదని, అందుకే ఆయన వస్తుంటే మీమర్స్ కి పండగలా ఉందని ఎమ్మెల్యే వాసు ఎద్దేవా చేసారు.

వైసిపి ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ రాకుండా చేసారని, పరిశ్రమలు పెట్టాలని వచ్చినవారు భయపడి వెళ్లిపోయేలా చేసారని ఎమ్మెల్యే వాసు అన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా మార్పు రాలేదన్నారు. ఇంకా జగన్ భ్రమల్లో ఉన్నారని, ఆయనను అనుసరించే భరత్ లాంటి శిష్యులు కూడా మళ్ళీ ఎన్నికలు పెడితే నెగ్గేస్తామనే భ్రమల్లో ఉన్నారని ఆయన అన్నారు. ప్రభుత్వంపై ఎన్ని అడ్డమైన ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వైసీపీ ఐదేళ్ల పాలన చూసిన ప్రజలు ఇంకోసారి వారికి అవకాశం ఇవ్వరని అన్నారు. దుష్ప్రచారమే వైసీపీ అసలు లక్ష్యమని లేనిది ఉన్నట్లు... ఉన్నది లేనట్లుగా చూపించడంలో బూలుగు మీడియా దిట్ట అని వాటిని ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే వాసు కోరారు.

# డిసెంబర్ 1న ఏలూరు పర్యటనకు సీఎం చంద్రబాబు

ఉంగుటూరు (చైతన్యరథం): ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం గొల్లగూడెం, గోపినాథపట్నంలో డిసెంబరు ఒకటిన ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సీఎం కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్‌లతో కలిసి శుక్రవారం ఆమె ఏర్పాట్లను పరిశీలించారు. గొల్లగూడెంలో హెలిప్యాడ్, ప్రజావేదిక, కార్యకర్తలతో సమావేశం, పార్కింగ్ కోసం ఎంపిక చేసిన స్థలాలు పరిశీలించి గోపినాథపట్నంలో పింఛను ఇచ్చే లబ్ధిదారు ఇంటిని సందర్శించారు. ఆయా ప్రాంతాలకు వెళ్లే రూట్‌మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు.

## ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక శ్రద్ధ : మండలి



మోపిదేవి (చైతన్యరథం): ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక శ్రద్ధ, నిరంతర సమీక్షలతో రైతులకు అండగా ఉంటున్నామని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం మోపిదేవి తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓతో, వ్యవసాయ సిబ్బంది, అనుబంధ శాఖలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రక్రియ సజావుగా నిర్వహిస్తూ రైతులకు మేలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరనాథ్, మండల వ్యవసాయ శాఖ అధికారిణి హెప్సిబా రాణి, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే ఏపీఐడీసీ లక్ష్యం : దేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే ఏపీఐడీసీ ముఖ్య ఉద్దేశమని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. శనివారం తాడేపల్లిలోని ఏపీఐడిసి కార్యాలయంలో చైర్మన్ దేగల ప్రభాకర్ అధ్యక్షతన కార్పొరేషన్ బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ బోర్డు సమావేశంలో కార్పొరేషన్ యొక్క స్థితిగతులపై భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ... కార్పొరేషన్ ఏర్పడిన నాటి నుంచి 792 కంపెనీలకి సుమారు 344 కోట్ల రూపాయల లోన్‌లను అందించడం జరిగిందన్నారు. 2006 నుంచి కార్పొరేషన్ కొన్ని కారణాల వల్ల కార్పొరేషన్ యొక్క యాక్టివిటీ ఆగిపోవడం జరిగింది. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీఐడీసీను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపీఐడిసిని ఎంతగానో ప్రోత్సహించారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పలు ప్రముఖ అంతర్జాతీయ జాతీయ సంస్థలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు ఉద్యోగ అవకాశాలతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక కేంద్రంగా మారనుందన్నారు. విశాఖకి వేదికగా కుదిరిన పారిశ్రామిక ఒప్పందాలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును సువర్ణమయంగా మారుస్తాయనిటంలో ఎటువంటి సందేహం లేదని ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన ఆర్డీవో



తిరువూరు (చైతన్యరథం): పుట్రాల గ్రామంలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఆర్డీవో కె. మాధురి పరిశీలించారు. రైతులతో మాట్లాడి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతు సేవా కేంద్రాల్లోనే అమ్మకాలు జరపాలని రైతులను కోరారు. అనంతరం పుట్రెలలోని శ్రీవెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యం రైస్ మిల్లుకు వచ్చిన తర్వాత ఎంత సేపటి వరకూ అన్లోడింగ్ చేసుకోవడం లేదో అని ఆరా తీశారు. వెంటనే అన్లోడ్ చేసుకోవాలని లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతాంగం అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ (చైతన్యరథం): తుఫాను విపత్తు సమీపిస్తున్న తరుణాన రైతాంగం అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ధాన్యపు గింజ కొనుగోలు చేసే బాధ్యత నాదని రైతన్నలు ఆందోళన చెందవద్దని లేదని ఆయన భరోసా ఇచ్చారు. గుడివాడ రూరల్ మండలం రామన్నపూడి పరిసర గ్రామాల్లో 'రైతన్నా... మీకోసం' కార్యక్రమాన్ని కూటమి నేతలతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం సాయంత్రం నిర్వహించారు నిర్వహించారు. గ్రామంలో రైతుల వద్దకు వెళుతూ సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పంచ సూత్రాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

# రైతే రాజుగా చూడాలన్నదే ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యం

- రైతు ఆదాయం రెట్టింపు, ప్రతి ఎకరాకు నీరిచ్చి చూపిస్తాం
- వైసీపీ ఐదేళ్ల హయాంలో రైతులకు అన్నివిధాల దగా
- తలార్లపల్లిలో రైతన్న... మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): రైతే రాజుగా చూడాలన్నదే రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యమన్నారు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. అందులో భాగంగా రైతన్నా మీకోసం కార్యక్రమం చేపట్టామని, తాము, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధ అధికారులు రైతుల వద్దకే వెళ్లి సూచనలు, సలహాలు అందిస్తున్నట్లు చెప్పారు. వైకాపా అయిదేళ్ల పాలనలో పూర్తిగా దగాపడిన అన్నదాతలకు అన్ని విధాల అండగా నిలిచేందుకు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపడతామన్నారు. నూజెండ్ల మండలం తలార్లపల్లిలో నిర్వహించిన 'రైతన్న- మీకోసం' కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. మిరప పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. మిరప సాగులో ఎదురవుతున్న సమస్యలు, ప్రస్తుత పంట పరిస్థితులు, ప్రభుత్వం నుంచి ఆశిస్తున్న సహాయం తదితర అంశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం కర్షకుల కోసం చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి దగ్గర్నుంచి రైతుల ఆదాయం రెట్టిం పు చేయడం, ఆదాయంలో వారిని దేశంలో ఆదర్శంగా నిలిపేందుకు అనేక చర్యలు చేపడుతు న్నామన్నారు. 90శాతం రాయితీతో డ్రిప్ ఇస్తున్నామని, సూక్ష్మపోషకాలు ఉచితంగా అందిస్తు న్నామన్నారు. పోలవరం, బనకచర్ల పూర్తి చేసి ప్రతిఎకరాలకు నీరు అందించి చూపిస్తామని స్ప ష్టం చేశారు. రైతులు కూడా ఆదాయం బాగా వచ్చే ఉద్యాన, కూరగాయల పంటల వైపు మారాలని కోరారు. ఎకరాకు లక్షా రెండు లక్షలు సంపాదించే అవకాశం వస్తుంది. ప్రభుత్వం కూడా పండ్ల తోటలు, కూరగాయలు పండించే వారికి ఎకరాకు రూ.లక్షల ప్రోత్సాహం ఇస్తోందన్నారు. డ్రిప్‌తో దిగుబడులు 50% పెరగడంతో పాటు ఎరువుల ఖర్చు తగ్గుతుందన్నారు. పాడి పరిశ్రమనూ ప్రోత్సహిస్తున్నామని, ఈ రంగంలో చిన్నరైతులు కూడా ఏటా 4-5 లక్షలు సంపాదించే అవకాశం ఉందన్నారు. వారికోసం రాయితీపై గోకులాలు కూడా నిర్మించి ఇస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ సీజన్‌లో ఇప్పటికీ 3లక్షల 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 7వేల కోట్లకు పైగా చెల్లింపులు చేసినట్లు పేర్కొన్నారు. కొన్న 24 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని, అయిదేళ్ల వైకాపా పాలనలో పెట్టిన బకాయిలు కూడా కూటమి వచ్చాకే తీర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## దళారీలు లేకుండా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుంది



దెందులూరు (చైతన్యరథం): "రైతన్నలకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించడమే కాకుండా, పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి గంటల వ్యవధిలోనే ఎలాంటి మధ్యవర్తులు దళారీలు లేకుండా రైతుల ఎకౌంట్లో ధాన్యం సొమ్మును జమ చేస్తూ కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. "అన్నదాత సుఖీభవ - రైతన్న కోసం కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో పర్యటించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులకు కూటమి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుంచి వచ్చిన అభినందన లేఖలను స్వయంగా రైతన్నలకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలులో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నిడదవోలు (చైతన్యరథం): సీఎంఆర్ఎఫ్ పేద పాలిట వరంగా మారిందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు వ్యాఖ్యానించారు. శనివారం నియోజకవర్గం, ఉండ్రాజవరం మండలం వేలివెన్ను గ్రామంలో కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లో ఇటీవల వివిధ అనారోగ్యాల కారణాలతో హాస్పిటల్ బిల్లు నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా... లబ్ధిదారులకు మొత్తం 37 మందికి రూ.15,68,200 విలువైన చెక్కులను సీఎం కార్యాలయం విడుదల చేసింది. శనివారం



సంబంధిత చెక్కులను ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు లబ్ధిదారులకు అందజేశారు.

## యార్లగడ్డ కృషితో ఇండ్లాస్ శాంతివన్‌కు బస్సు సౌకర్యం



గన్నవరం (చైతన్యరథం): విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామ సమీపంలో ఉన్న ఇండ్లాస్ శాంతివన్ మానసిక చికిత్సలయంకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృషితో ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిగింది. నెలరోజుల క్రితం ఇండ్లాస్ శాంతి వనంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ శాంతి వన్‌కు వచ్చే రోగులు వారి సహాయకులకు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విజయవాడ నుంచి ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని ఇండ్లాస్ శాంతివన్ చైర్మన్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావుకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కోరిక మేరకు విజయవాడ సిటీ బస్సు టెర్మినల్ నుంచి నున్న గ్రామంలోని ఇండ్లాస్ శాంతివన్ వరకు సిటీ బస్సు రూట్ నెంబర్ 48ఐ శనివారం ఉదయం నుండి ప్రారంభించారు. ఈ బస్సు సర్వీస్ ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. నున్నకు ప్రత్యేకంగా బస్సు సర్వీసు ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డకు, ఆర్టీసీ చైర్మన్‌కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# సర్వేపల్లిలో పచ్చదనానికి పునరుజ్జీవం

### సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




సర్వేపల్లి, (చైతన్యరథం): నియోజకవర్గంలో వనమహోత్సవం సందర్భంగా పచ్చదనం విస్తరణకు భారీగా మొక్కల నాటే ప్రక్రియ ప్రారంభమైంది. వెంకటాచలం మండలంలోని సర్వేపల్లి రిజర్వాయర్ వద్ద చేపపిల్లలను వదిలి, జోసఫ్‌పేటలో మొక్కలను నాటిన సందర్భంలో శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 1.25 లక్షల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. ఒక్క వెంకటాచలం మండలంలో మాత్రమే 27 వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. మొక్కలను పశువుల నుంచి రక్షించేందుకు సీఎస్ఆర్ నిధులతో ట్రీ గార్డులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రైతుల సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని సోమిరెడ్డి తెలిపారు. గతంలో తాను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జింక్, జిప్సం, బోరాన్ వంటి సూక్ష్మపోషకాలను ఉచితంగా రైతులకు అందించామని, కానీ వైసీపీ ప్రభుత్వం ఆ కార్యక్రమాలను ఐదేళ్ల పాటు పక్కన పెట్టేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కూటమి పాలనలో రైతులకు మళ్లీ సూక్ష్మపోషకాల పంపిణీ ప్రారంభమైందని, అదనంగా పిల్లిపెసర, జీలుగలు, జనుము విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని తెలిపారు. సర్వేపల్లి రిజర్వాయర్‌లో చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్న 300 కుటుంబాలకు మరింత ఆదాయ వనరులు కల్పించేందుకు చేపపిల్లలను విడిచినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొదటి విడతలో 4.29 లక్షల చేపపిల్లలను వదిలామని, రెండో విడతలో మరో 6 లక్షలకు పైగా చేపపిల్లలను వదలనున్నామని తెలిపారు. ఈ చర్యతో రిజర్వాయర్‌లో సుమారు రూ.4.50 కోట్ల విలువైన మత్స్యసంపద పెరుగుతుందని, ఒక్కో కుటుంబం సంవత్సరానికి సుమారు రూ.1.52 లక్షలు సంపాదించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని శాఖలు గాడిలో పడుతున్నాయని, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నామని సోమిరెడ్డి స్పష్టం చేశారు. తాము అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వేళ, కొందరు మాత్రం తిన్నది అరగక బూతులే పలుకుతూ పనికిమాలిన మాటలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. "మాకు వాళ్లకు ఉన్న తేడా ఇదే" అని వ్యాఖ్యానించిన ఆయన, ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్‌ను కూడా నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించేలా కృషి చేస్తున్నామని తెలిపారు.




పీసీ పల్లి మండలం పెద్ద ఇర్లపాడులో ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్న శాసన సభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, అధికారులు నాయకులు

### కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపిన

# సీఎం చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటాం

### కందుకూరు జనం తరుపున ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృతజ్ఞతలు



కందుకూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా, కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలుపుతూ 2022 ఏప్రిల్‌లో జీవో విడుదల చేసిందన్నారు. రామాయపట్నం పోర్టు, దాని అనుబంధ పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వ సొమ్మును దోచుకుందామనే ఆలోచనతో కందుకూరు ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. 50 కిలోమీటర్ల దూరంలోని ఒంగోలును వదిలేసి, 120 కిలోమీటర్ల దూరంలోని నెల్లూరుకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుందని ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారన్నారు. పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వివిధ వర్గాల ప్రజలు జేఏసీగా ఏర్పడి 55 రోజులు రిలే నిరాహార దీక్షలు చేశారని గుర్తు చేశారు. రోడ్డెక్కి రాస్తారోకోలు, ధర్నాలు, బందులు నిర్వహించారు. కనిపించిన ప్రతి నాయకుడికి, ప్రతి అధికారికి అర్జీలు ఇచ్చారు. ప్రజలు ఎంత పోరాటం చేసినా, దుర్మార్గుడైన జగన్ మనసు కరగలేదన్నారు. ప్రజల అభిప్రాయాలను తెలుగుదేశం పార్టీ గౌరవించిందన్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి లోపే గెజిట్ కూడా విడుదల కావచ్చన్నారు. ప్రజాభిప్రాయాన్ని మన్నించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఇంకా సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, క్యాబినెట్ సబ్ కమిటీ మెంబర్లు, మంత్రులు వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, స్వామి, అనగాని సత్యప్రసాద్, ఇంకా మిగిలిన నేతలు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అంకమ్మ తల్లి ఆలయ అభివృద్ధి విషయంలో విమర్శలకు తావు లేదన్నారు. ఆలయానికి ఆదాయం పెంచాలన్న ఆలోచనతోనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామన్నారు. దాదాపు 30 కోట్లతో కందుకూరు మండలానికి తాగునీరు అందించే పథకం, పట్టణంలో నాలుగో తరగతి ఉద్యోగుల స్థలాల సమస్యకు పరిష్కారం, ఇంకా రోడ్ల వెడల్పు తదితర అభివృద్ధి పనులతో ప్రజలకు మంచి చేసే పనిలో నిమగ్నమయ్యామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరి మెట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, బెజవాడ ప్రసాద్, షేక్ సలాం, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, కల్లూరు శైలజ, కూరపాటి మాధవి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో కావలి ముందంజ

### ఎమ్మెల్యే కావ్య చొరవతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

కావలి, (చైతన్యరథం): నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో మరో కీలక గుర్తింపును అందుకుంది. నెల్లూరు జిల్లా నుంచి గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలన కోసం పల్లె పండుగ 1.0 క్రింద చేసిన పనులలో నెల్లూరు జిల్లా నుండి ఎంపిక చేసిన నాలుగు పనుల్లో మూడు పనులు కావలి నియోజకవర్గం నుంచే రావడం, విశేషమని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టుల్లో ముఖ్యంగా సీసీ రోడ్లు వేసే, తరువాత పరిస్థితులను ప్రతిబింబించే ఫోటోలు, పనుల నాణ్యత, వేగం, పారదర్శకత రాష్ట్రస్థాయి వేదికపై పెద్దగా ప్రశంసలు అందుకున్నాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడు గ్రామంలో జరిగిన పల్లె పండుగ 2.0 కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ కోసం, ప్రతి జిల్లాలో అత్యుత్తమంగా సిద్ధమైన 4 సీసీ రోడ్లను ఎంపిక చేశారు. అందులో నెల్లూరు జిల్లాకు కేటాయించిన నాలుగింటిలో కావలి నియోజకవర్గం నుండి మూడు కావలికి మంజూరయ్యాయి.

## అప్రమత్తంగా ఉండండి

### అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం

నెల్లూరు, (చైతన్యరథం): దిత్వా తుపాను తుఫాన్ ప్రభావంతో నెల్లూరు జిల్లాకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయటంతో ప్రజలను మంత్రి నారాయణ అప్రమత్తం చేసారు. పెన్నా పరివాహక ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాన్ పరిస్థితిపై నెల్లూరులోని క్యాంపు కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మంత్రి సమీక్షిస్తున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆస్తి ,ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేసారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే ఆ ప్రాంత వాసులను పునరావాసాలకు తరలించాలని సూచించారు. మూడు రోజులపాటు తీరంలో అలజడి ఉంటుందని వేటకు వెళ్లకుండా ఉండాలని చర్యలు తీసుకోవాలన్నారు.




దొర్నాల మండలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురగాని సావిత్రి పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్సన్ బాబు కూటమి నాయకులు



గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన అర్జీలను తీసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి

# పట్టణాభివృద్ధిపై దృష్టి సారించండి

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పిలుపు



మడకశిర, (చైతన్యరథం): మడకశిర మున్సిపాలిటీ అభివృద్ధిపై అధికారులు, కౌన్సిలర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు సూచించారు. శనివారం నిర్వహించిన మడకశిర మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. మడకశిరలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. మడకశిర మున్సిపాలిటీలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. మడకశిర మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ పనులు నిర్వహించాలని, ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా ఉండేలా పనితీరు కనబర్చాలని కోరారు. కౌన్సిలర్లు కూడా ఎప్పటికప్పుడు తమ తమ వార్డుల్లో అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యలపై ఆరా తీయాలని సూచించారు. మడకశిర మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆర్పీలకు ఎమ్మెల్యే ట్యాబులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజు, వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ వెల్లడి

ధర్మవరం, (చైతన్యరథం): ఎర్రగుంట సర్కిల్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున వినతులు అందించడానికి ప్రజలు హాజరయ్యారు. ముఖ్యంగా ధర్మవరం పట్టణంలో గల 40 వార్డులలో సీసీరోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మించాలని వార్డు ప్రజలు పరిటాల శ్రీరామ్‌కు వినతులు అందజేశారు. అదేవిధంగా పట్టణంలో చెత్త సేకరణ జరగడంలేదని చెత్త సేకరణ చేసే ఆటోలు, ట్రాక్టర్లు చెత్త కలెక్షన్ కు తిరగడం లేదని మురికి కాలువలను 15 రోజులకు ఒకసారి కూడా శుభ్రపరచడం లేదని పరిటాల శ్రీరామ్ దృష్టికి పట్టణ వారుల్లోని ప్రజలు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పట్టణంలో లో-వోల్టేజ్ సమస్య అధికంగా ఉందని విద్యుత్ హెచ్చుతగ్గులతో పలు వార్డులలో కరెంటు గృహోపకరణాలు కాలిపోతున్నాయని పరిటాల శ్రీరామ్ దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. వార్డులలో ఇనుప కరెంటు స్తంభాలు అధికంగా ఉన్నాయని వర్షం వచ్చినప్పుడు ఇనుప స్తంభాలకు కరెంటు షాక్ వస్తుందని తక్షణమే ఇనుప పోల్స్ స్థానంలో సిమెంట్ పోల్స్ వేయాలని ప్రజలు శ్రీరామ్‌కు విన్నవించారు. పలు వార్డులలో నివాస గృహాలపై కరెంటు వైర్లు ఉన్నాయని వాటిని సరిచేయాలని వార్డు ప్రజలు కోరారు. ప్రజా దర్బార్ కు హాజరైన ఎలక్ట్రిసిటీ ఏ.డి, ఏ.ఇ లతో మాట్లాడిన పరిటాల శ్రీరామ్ కరెంటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. అన్ని సమస్యలపై అర్జీలు తీసుకున్న పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ సమస్యలన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని, వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అదేవిధంగా ఈ సమస్యల అన్నింటినీ వార్డు నాయకులకు తెలియజేసి అధికారులను వెంబడి తీసుకుని వెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని పరిటాల శ్రీరామ్ ఫిర్యాదులు అందజేసిన ప్రజలందరికీ తెలియజేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఎలక్ట్రిసిటీ ఏడి ఏఈ లతోపాటు తెదేపా ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# చంద్రబాబుతోనే రైతు సంక్షేమం సాధ్యం

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్పష్టీకరణ



పుట్టపర్తి, (చైతన్యరథం): అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు ఖాతాలో డబ్బులు జమచేస్తామని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువులో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సేవలో మనకూటమి ప్రభుత్వం అనే కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రైతు సంక్షేమం సాధ్యమన్నారు. గత వైసీపీ పాలనలో రైతులకు ఎలాంటి వ్యవసాయ పరికరాలను మంజూరు చేయలేదని గుర్తు చేశారు. రైతాంగాన్ని కూడా గాలికి వదిలేసారని విమర్శించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పీఎం కిసాన్ పథకం కింద ప్రతి ఏటా రూ.20 వేలు అన్నదాత సుఖీభవ పథకం మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడతలుగా రూ.14వేలు రైతు ఖాతాలో జమ చేశామని తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజు చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. రైతు సేవలో మన ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా భూగర్భ జలాల పెంపుకు ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టుకోవాలని కోరారు. కాలానికి తగ్గట్టుగా సీజన్ పంటలు సాగుచేసుకోవాలని రైతాంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

## దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి

దర్శి, (చైతన్యరథం): "రైతన్న మీకోసం..." కార్యక్రమంలో గంగా శనివారం ముండ్లమూరు మండలం, శింగన్నపాలెం గ్రామంలో రైతులతో కలిసి దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, సృజనాత్మక సంస్కృతి సమితి చైర్ పర్సన్ పోడపాటి తేజస్విని, టీడీపీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకోసం అమలుచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల హామీ ప్రకారం ఈ ఏడాదిన్నర కాలంలోనే 7 వేల రూపాయల చొప్పున రెండుసార్లు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశామని గుర్తు చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పంట వేసినప్పటి నుండి మార్కెటింగ్ చేసుకునే వరకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు.

ఒకే పంట నుంచి బహుళ పంటల సాగు వైపు మారితే అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. జీవ వైవిధ్యం పెరుగుతుందన్నారు. రైతులతో సాగిన ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అమలుచేస్తున్న, చేసిన ప్రయోజనాలను, రైతులకు మేలు చేసే పంచ సూత్రాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీను, శింగన్నపాలెం గ్రామ టీడీపీ నాయకులు, వ్యవసాయశాఖ ఏడీ బాలాజీ నాయక్, రైతులు, ప్రజా ప్రతినిధులు, నేతలు, అధికారులు, పాల్గొన్నారు.




# మొబైల్ కనెక్టివిటీ పెంచడమే లక్ష్యం

## ఉదయగిరి శాసనసభ్యుడు, కాకర్ల సురేష్ వెల్లడి



వింజమూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉదయగిరి శాసనసభ్యుడు, కాకర్ల సురేష్, బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ఎమ్మార్వోలతో సమగ్ర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉదయగిరి నియోజకవర్గంలో మొబైల్ నెట్వర్క్ సమస్యలు, ప్రత్యేకించి సిగ్నల్ అందని గ్రామాలపై విస్తృతంగా చర్చ జరిగింది. సెంట్రల్ గవర్నమెంట్ ప్రత్యేక పథకం కింద సంస్థ ఇటీవల చేసిన సర్వేలో మొత్తం 21 గ్రామాలలో కొత్త సెల్ టవర్లు నిర్మించాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించారు. ఈ వివరాలను బీఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస, డీఈ కావలి సాయికుమార్, భాస్కర్ ప్లానింగ్ శ్రీ రమేశ్ ఉదయగిరి టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యురాలు తాటికొండ అనూష ఎమ్మెల్యేకు వివరాలు వెల్లడించారు. ఈ 21 టవర్ల నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయింపు సర్టిఫికేట్లు సంబంధిత రెవెన్యూ శాఖ అధికారుల ఆమోదాలు త్వరగా అందించేలా సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఇంకా సిగ్నల్ సమస్యలు కొనసాగుతున్న సుమారు 20 గ్రామాలకు అదనంగా కొత్త టవర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నట్లు ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, టవర్ల కోసం అవసరమైన అనుమతులు త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. టవర్లకు అవసరమైన భూమి మంజూరు సర్టిఫికేట్లు వెంటనే జారీ చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు స్పష్టమైన నిర్దేశాలు చేశారు. ఉదయగిరి ప్రజలకు మెరుగైన మొబైల్ కనెక్టివిటీ అందించడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ సమావేశంలో అన్ని మండలాల ఎమ్మార్వోలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# ఢిల్లీ వాయు కాలుష్యంపై మౌనం ప్రమాదకరం

## ప్రధాని మోదీ తీరుపై విపక్ష నేత రాహుల్ అసహనం



దేశ రాజధాని ఢిల్లీలో నానాటికి క్షీణిస్తున్న వాయు నాణ్యతపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారంటూ లోక్‌సభలో విపక్షనేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ "అత్యవసర ఆరోగ్య పరిస్థితిపై త్వరలో ప్రారంభం కానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చించాలని డిమాండ్ చేశారు. వాయుకాలుష్యం కారణంగా చిన్నారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఆయన కొంతమంది తల్లులతో తన నివాసంలో ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన శుక్రవారం 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "నేను కలిసిన ప్రతి మాతృమూర్తి ఒకే విషయం గురించి మాట్లాడుతున్నారు. పిల్లలు విషపూరిత గాలిని పీలుస్తూ పెరుగుతున్నారని చెబుతున్నారు. దేశంలోని చిన్నారులు మన ముందే ఇబ్బందులకు గురవుతున్నారు. అయినా ప్రధాని ఎలా మౌనంగా ఉండగలుగుతున్నారు? అసలు ప్రభుత్వం ఎందుకు అప్రమత్త, ప్రణాళిక జవాబుదారీతనం చూపడం లేదు? గాలి కాలుష్యంపై పార్లమెంటులో చర్చ జరగాలి. ఈ అత్యవసర ఆరోగ్య పరిస్థితిని కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి: మన పిల్లలకు సాకులు కాదు... స్వచ్ఛమైన గాలి కావాలి" అని రాహుల్ గాంధీ అన్నారు. మరోవైపు లోక్‌సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఆదివారం సోనియాగాంధీ. నివాసంలో కాంగ్రెస్ కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది.



# ఉగ్ర మూలాల కోసం ఎన్ఐఏ అన్వేషణ

## అల్‌ఫలా యూనివర్సిటీ సోదాల్లో బలపడుతున్న ఆధారాలు

ఢిల్లీ పేలుడు కేసులో 'జాతీయ దర్యాప్తు సంస్థ' విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసుకు కేంద్రంగా మారిన అల్ ఫలా యూనివర్సిటీలో ఇటీవల అధికారులు సోదాలు చేశారు. కీలక నిందితురాలైన షాహీన్ షహీద్ ఉన్న గదిలో దాదాపు రూ.18 లక్షల నగదు దొరికినట్లు విశ్వసనీయ వర్గాలను పేర్కొంటూ పలు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ నగదు మొత్తాన్ని 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కార్యకలాపాల కోసం ఉపయోగించేందుకే దాచినట్లు తెలుస్తోందని ఆంగ్ల మీడియా వార్తా సంస్థలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఎన్ఐఏ అధికారులు ఈ నిధుల మూలాల కోసం అన్వేషణ మొదలు పెట్టారు. ఈ క్రమంలో షాహీన్ ఎవరెవరినీ సంప్రదించిందనే అంశంపైనా దృష్టి సారించారు. తద్వారా ఈ పూర్తి ఉగ్రవాద నెట్వర్క్‌ను ఛేదించేందుకు యత్నిస్తున్నారు.

# కర్ణాటక సీఎం కుర్చీలాటకు అల్పాహార విందు బ్రేక్

## కేసీ వేణుగోపాల్ సమక్షంలో సిద్దూ, డీకే సన్నాయి నొక్కులు



కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్ ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్దరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టం చేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్ ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్ ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్దరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

### కలిసి పనిచేస్తాం: డీకే శివకుమార్

కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్దరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని... హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్దరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. అంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని.. ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి సిద్ధమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం. జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్దూ. డీకే నేడు ఒక్కచోట. సమావేశమయ్యారు.

ఎంతో పవిత్రమైన వివాహ వ్యవస్థ కాస్తా వరకట్న దురాచారం దృష్ట్యా వాణిజ్య లావాదేవీలా మారిపోయిందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పరస్పర విశ్వాసం, సహవాసం, గౌరవాలపై నిర్మితమైన ఆదర్శమైన వ్యవస్థ ఇటీవలి కాలంలో ఇలా కావడం విచారకరమని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్, ఆర్. మహాదేవన్ల ధర్మాసనం పేర్కొంది. వివాహ బంధంలో అడుగిడిన నాలుగు నెలలకే భార్యకు విషమిచ్చి చంపిన భర్తకు ఓ హైకోర్టు మంజూరుచేసిన బెయిల్‌ను శుక్రవారం కొట్టివేస్తూ పలు వ్యాఖ్యలు చేసింది. భర్త విపరీత పోకడను, నేర తీవ్రతను, బాధితురాలి మరణ వాంగ్మూలాన్ని హైకోర్టు పరిగణించినట్లు లేదని ఆక్షేపించింది. "వరకట్న చావు అనేది ఒక వ్యక్తిపై మాత్రమే కాకుండా యావత్ సమాజంపై జరిగిన నేరం బహుమతులు, స్వచ్ఛంద కానుకల పేరుతో ఇచ్చే కట్నం సామాజిక హోదాను ప్రదర్శించుకునే ప్రయత్నం.. వస్తు వ్యామోహాన్ని తృప్తిపరిచే తాపత్రయం వరకట్నం సాంఘిక దురాచారం. మహిళల్ని అణచివేతకు గురిచేస్తోంది. అది మరింత క్రూరంగా మారినప్పుడు నవ వధువు అకాల మరణానికి కారణమవుతుంది. ఇది వ్యక్తిగత విషాదమే కాకుండా సమాజ ఉమ్మడి అంతరాత్మకు అవమానం. ఎలాంటి తప్పు చేయకపోయినా ఇతరుల గొంతెమ్మ కోరికలు తీర్చలేని ఏకైక కారణంతో అత్తవారింట కోడలి జీవితం బలైపోతుంది. మానవ గౌరవ మూలాలపై ఇది హేయమైన నేరం సమానత్వంతో, గౌరవప్రదమైన జీవనాన్ని గడిపేందుకు రాజ్యాంగంలో 14, 21 అధికరణలు ఇస్తున్న హామీని ఇది తుంగలో తొక్కుతోంది. నాగరిక సమాజ పునాదుల్ని బలహీనపరుస్తోంది. ఇలాంటి వాటిని న్యాయవ్యవస్థ ఉపేక్షించి వదిలేస్తే నేరాలు చేసేవారికి ధైర్యమిచ్చినట్లవుతుంది. న్యాయపాలనపై ప్రజా నమ్మకాన్ని సడలించినట్లవుతుంది. అందువల్ల చట్ట గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయవ్యవస్థ స్పందన దృఢంగా ఉండాలి. ఈ కేసులో న్యాయం చేయడమే కాకుండా వరకట్న దురాచార దురాగతాలను చట్టం, సమాజం భరించబోవని నిర్ద్వంద్వంగా సందేశం ఇవ్వాల్సిన అవసరం ఉంది. వరకట్న చావులు ఆందోళనకరంగా పెరుగుతున్న తరుణంలో న్యాయసమీక్ష కఠినంగా ఉండాలి. నిందితుడిని స్వేచ్ఛగా వదిలేస్తే 304బీ, 498ఏ సెక్షన్ల లక్ష్యమే నీరుగారిపోతుంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# వరకట్న పిశాచులను వదిలేస్తే ఎలా!

# చర్చకు రాలేక చేతగాని మాటలు



## పాకిస్థాన్ వక్రబుద్ధిని ఎండగట్టిన భారత్

పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చల్లో పాల్గొనకుండా భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. యూకేలో ఆక్స్ ఫర్డ్ యూనియన్లో గురువారం భారత్, పాక్ అధికారుల మధ్య చర్చ జరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరపున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవాణే, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ఫైసల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయతుల్లా హాజరుకానున్నారు. అయితే, ఈ చర్చల్లో పాల్గొనకుండా భారత్ అధికారులు వివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. 'పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్ఫర్డ్ చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా. భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు తెలిపారు. అందుకు గల కారణాలు మాత్రం తెలపలేదని ఎక్స్‌లో రాసుకొచ్చింది. పాక్ అబద్ధపు ప్రచారాన్ని భారత్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ తిప్పికొట్టారు. పాక్ తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందని ఎద్దేవా చేశారు. సుబ్రమణియన్, నరవాణే కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నాయాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ చెప్పారు. ఈ క్రమంలో తాను యూకేకు వెళ్లి మరో బృందాన్ని ఏర్పాటుచేసుకొని చర్చకు సిద్ధమయినట్లు తెలిపారు. అయితే... చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి.. పాక్ తరపున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారన్నారు. దీంతో చర్చ ఆగిపోవడం తనకు ఆగ్రహం తెప్పించిందన్నారు. పాక్ బృందం కూడా యూకేలోనే ఉందని, భారత్ తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తమను ఎదుర్కోలేక పిల్లల వెనక దాక్కుందని ఎద్దేవా చేశారు. దాయాది బృందం ఆక్స్ఫర్డ్‌లోనే ఉంటే. తమతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దీపక్ పోస్టులతో పాక్ ప్రకటనలు తప్పు అని మరోసారి స్పష్టమైంది.

# క్యాబ్ డ్రైవర్ ఖాతాలో రూ. 331 కోట్లు

## బెట్టింగ్ కేసుల తనిఖీల్లో గుర్తించిన ఎన్‌ఫోర్సుమెంటు డైరెక్టరేట్

బెట్టింగ్ యాప్‌నకు సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణ చేపట్టిన ఎన్‌ఫోర్సుమెంటు డైరెక్టరేట్ (ఈడీ) పొట్టకూటి కోసం బైక్ ట్యాక్సీ నడిపే ఓ డ్రైవర్ బ్యాంకు ఖాతాలో రూ.331 కోట్లు డిపాజిట్ అయినట్లు గుర్తించింది. 1ఎక్స్బెట్ సంస్థకు చెందిన ఆన్లైన్ బెట్టింగ్తో ముడిపడిన కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ ఈ వివరాలను సేకరించింది. డ్రైవరు బ్యాంకు ఖాతాలో 2024 ఆగస్టు. 19 నుంచి 2025 ఏప్రిల్ 16 వరకూ రూ.331 కోట్ల మేర డిపాజిట్ అయినట్లు అధికారులు పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాలో పేర్కొన్న చిరునామాకు వెళ్లి దర్యాప్తు చేపట్టగా ఆ ఖాతాదారుడు ఒక ప్రసిద్ధ క్యాబ్ అగ్రిగేటర్ సంస్థ కోసం పని చేస్తున్నాడని, ఢిల్లీలోని ఒక మురికివాడలో రెండు గదుల ఇంట్లో నివసిస్తున్నట్లు తేలింది. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ బైక్ డ్రైవర్ ఖాతా నుంచి రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్లో జరిగిన ఓ వివాహ వేడుకకు. కోటి రూపాయలు చెల్లించడం గమనార్హం. ఆ వివాహం గుజరాత్‌కు చెందిన ఒక యువ రాజకీయ నేతకు సంబంధించినట్లు గుర్తించారు. తన బ్యాంకు ఖాతా ద్వారా జరిగిన లావాదేవీలకు సంబంధించి తనకేమీ తెలియదని బైక్ డ్రైవర్ పేర్కొన్నట్లు అధికారులు తెలిపారు. నిందితులు బైక్ డ్రైవర్ బ్యాంకు ఖాతాను మ్యూల్ అకౌంట్గా వాడుకున్నట్లు భావిస్తున్నారు. ఆర్థిక నేరాల ద్వారా సంపాదించిన భారీ మొత్తాలను దాచేందుకు ఉపయోగించే మరొకరి బ్యాంకు ఖాతాను మ్యూల్ అకౌంట్ అంటారు.





# భారత్‌తో సైనిక ఒప్పందంపై ముందడుగు

**పార్లమెంట్‌లో ఆమోదానికి రష్యా చర్యలు - పుతిన్ పర్యటనకు ముందు కీలక నిర్ణయం**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మరికొన్ని రోజుల్లో భారత పర్యటనకు రానున్న సంగతి తెలిసిందే. ఈ పర్యటనకు ముందు మాస్కో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌తో చేసుకున్న సైనిక ఒప్పందాన్ని ఆ దేశ పార్లమెంట్‌లో ఆమోదించనున్నటు తెలుస్తోంది. ఈ ఒప్పందంతో సైనిక రంగంలో రష్యా- భారత్‌ల మధ్య సహకారం బలోపేతం కానుంది. ఈ ఏడాది ప్రారంభంలో భారత్- రష్యాల మధ్య సైనిక ఒప్పందం జరిగింది. మాస్కో రక్షణ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్, ఆ దేశంలోని భారత రాయబారి వినయ్‌కుమార్‌లు దీనికి సంబంధించిన పత్రాలపై సంతకాలు కూడా చేశారు. ఇక, పుతిన్ డిసెంబరు 4-5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నట్టు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు ఆయన ఈ పర్యటన చేపట్టనున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా మోదీ- పుతిన్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరగనుంది. ఆయన గౌరవార్థం భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రత్యేక విందు ఇవ్వనున్నారు. ఈ క్రమంలో ఇరుదేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# శ్రీలంకకు భారీ ప్రాణ నష్టం

**- దిత్వా తుపాను దెబ్బకు 123మంది హతం**
**- సాగర బంధు పేరిట భారత్ అత్యవసర సాయం**

దిత్వా తుపాను కారణంగా శ్రీలంకను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇక్కడ ఇప్పటివరకు 123మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా అనేకమంది ఆచూకీ తెలియాల్సి ఉంది. విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో ఈ విషయాలు వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయని పేర్కొంది. ఈక్రమంలో 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ వెల్లడించారు. రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. శుక్రవారం కెలాని నది ఒడ్డు మునిగిపోయింది. వందలమందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని వెల్లడించారు. వారితోపాటు అక్కడ ఉన్న మిగిలినవారినీ సురక్షిత ప్రాంతాలకు తరలించడంపై కసరత్తు చేస్తున్నట్టు తెలిపారు.

**ఆపరేషన్ సాగర్ బంధు..**

ఇదిలాఉండగా.. దిత్వా తుపాను కారణంగా అతలాకుతలమైన శ్రీలంకకు భారత వైమానిక దళం అండగా నిలిచింది. 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరిట పొరుగుదేశానికి భారత్ సాయం అందిస్తోంది. 'దిత్వా



తుపాను కారణంగా శ్రీలంకలో విధ్వంసకర పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో అక్కడ సహాయక చర్యలు చేపట్టేందుకు భారత్ ఆపరేషన్ సాగర్ బంధు ప్రారంభించింది' అని ఐఏఎఫ్ ఓ పోస్టులో రాసుకొచ్చింది. శుక్రవారం రాత్రే హిండన్ ఎయిర్ బేస్ నుంచి రెండు విమానాల్లో 21 టన్నుల నిత్యావసర సరకులు, శానిటరీ సామగ్రి అత్యవసర పరికరాలతో బయలుదేరాయి. శనివారం తెల్లవారుజామున కొలంబోలోని బండరునాయకే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో ఇవి ల్యాండ్ అయ్యాయి. అక్కడి భారత రాయబార కార్యాలయం, శ్రీలంక వైమానిక దళాలకు వాటిని అప్పగించారు.

# రష్యా ట్యాంకర్లపై డ్రోన్ దాడులు

**టర్కీ తీరంలో కలకలం.. పాక్షికంగా దెబ్బతిన్న విరాట్**

టర్కీ తీరంలో రష్యాకు చెందిన రెండు ట్యాంకర్లపై కొద్దిగంటల వ్యవధిలోనే దాడి జరిగింది. శుక్రవారం రాత్రి ఒక ట్యాంకర్‌పై, శనివారం ఉదయం మరో ట్యాంకర్‌పై మానవరహిత ఆయుధాలు దాడి చేశాయని టర్కీ పేర్కొంది. ఈ దాడులకు పాల్పడింది ఎవరు? అనేది ఇంకా తెలియరాలేదు. విరాట్ అనే ట్యాంకర్‌పై శుక్రవారం రాత్రి దాడి జరిగింది. తర్వాత శనివారం ఉదయం మళ్లీ మానవరహిత ఆయుధాలు దాడి చేశాయని టర్కీ రవాణా మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ దాడిలో విరాట్ ట్యాంకర్‌కు స్వల్పంగా నష్టం వాటిల్లింది. అయితే, ట్యాంకర్ స్థిరంగా ఉందని, సిబ్బంది క్షేమంగా ఉన్నారని పేర్కొంది. ఉక్రెయిన్-రష్యా యుద్ధం నేపథ్యంలో ఈ దాడులు జరగడం గమనార్హం.

'నల్ల సముద్రంలోని సుమారు 35 మైళ్ల దూరంలో మానవరహిత నౌకలు దాడికి విరాట్ గురైందని నివేదికలు వచ్చాయి.. ఈ ఉదయం మళ్లీ మానవరహిత నౌకల దాడికి గురైంది. విరాట్ కుడివైపున స్వల్పంగా దెబ్బతింది' అని టర్కీ రవాణా మంత్రిత్వ శాఖ తెలిపింది. మరోవైపు, కైరోస్ అనే మరో రష్యా ట్యాంకర్‌లో పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. ఈ మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది, నేవీ ప్రయత్నాలు చేస్తున్నాయి. కైరోస్ ట్యాంకర్‌లోని 27మంది సిబ్బందిలో 25 మందిని సురక్షితంగా బయటకు తరలించారు.

కైరోస్ రష్యాలోని నోవోరోసిస్క్ పోర్ట్‌కు వెళ్తుండగా టర్కీ తీరానికి 28 నాటికల్ మైళ్ల దూరంలో శుక్రవారం గుర్తుతెలియని డ్రోన్ దాడులతో మంటలు చెలరేగినట్టు నివేదించింది ఎల్ఎస్ఈజీ డేటా ప్రకారం.. కైరోస్, విరాట్ ఈ రెండు ట్యాంకర్లు 2022లో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యాపై విధించిన ఆంక్షల జాబితాలో ఉన్నాయని సమాచారం. ఉక్రెయిన్- రష్యాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. నవంబరు 24న సోమవారం రాత్రి 22 క్షిపణులు, 460 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది.

ఈ దాడుల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. పదులు సంఖ్యలో పౌరులు గాయపడ్డారు. అటు, కీవ్ కూడా ప్రతీకార దాడులు చేపట్టింది. రష్యా దక్షిణ రోస్తోవ్ ప్రాంతంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడిచేయగా.. ముగ్గురు చనిపోయారు. రష్యా దాడిలో రాజధాని కీవ్‌లోని పోర్టులు, విద్యుత్, తాగునీటి సరఫరా వ్యవస్థలు ధ్వంసమయ్యాయి.

# ఎయిర్‌బస్‌కు 'సన్‌స్ట్రోక్'!

**- సోలార్ రేడియేషన్‌తో విమానాలకు సాంకేతిక సమస్యలు**
**- ఆరువేల విమానాలకు అత్యవసర సాఫ్ట్‌వేర్ అప్డేట్**

ఓ విమానంపై భానుడి ప్రతాపం ప్రపంచవ్యాప్తంగా పౌరవిమానయాన రంగాన్ని కుదిపేసింది. సోలార్ రేడియేషన్ కారణంగా తలెత్తిన సాంకేతిక సమస్య వేలాది విమానాలపై ప్రభావం చూపించింది. దాదాపు 6వేల విమానాలకు అత్యవసర సాఫ్ట్‌వేర్ అప్డేట్ అవసరమంటూ ఎయిర్‌బస్ చేసిన ప్రకటన చర్చనీయాంశంగా మారింది. అక్టోబరు 30న మెక్సికోలోని కాన్కన్ నుంచి అమెరికాలోని న్యూయార్కు బయల్దేరిన జెటూ ఏ320 విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో.. విమానం ప్రయాణిస్తున్న ఎత్తు అనూహ్యంగా తగ్గింది. అప్రమత్తమైన పైలట్లు విమానాన్ని దారి మళ్లించి తంపాలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. అసాధారణ ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ దర్యాప్తు చేపట్టి ఈఏఎల్‌సి (ఎలివేటర్ అండ్ ఎలిరాన్ కంప్యూటర్) వ్యవస్థలో మార్పులే కారణమని.. 'సోలార్ రేడియేషన్' కారణంగానే జరిగినట్టు అధికారులు గుర్తించారు. అయితే, సోలార్ రేడియేషన్ కారణంగా విమాన నియంత్రణకు సంబంధించిన కీలక సమాచారం నిర్వీర్యమయ్యే ప్రమాదాన్ని ఎయిర్‌బస్ గుర్తించింది. అందుకే ముందుజాగ్రత్త చర్యగా అన్ని ఎ320 విమానాలకు సాఫ్ట్‌వేర్ అప్డేట్ అవసరమని ప్రకటన చేసింది. దాదాపు 6వేల విమానాలకు ఈ తరహా అప్డేట్ ఇచ్చింది.

**విమానాలు ఇప్పుడేం చేయాలి?**

జెట్ బ్లూ ఘటన దర్యాప్తు నేపథ్యంలో ఎయిర్‌బస్ ఏ320 విమానాలను నిర్వహిస్తోన్న ఎయిర్‌లైన్లకు ఎమర్జెన్సీ అలర్టు అందాయి. తక్షణమే సాఫ్ట్‌వేర్/హార్డ్‌వేర్ అప్డేట్ చేయాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. అంటే.. సరైన ఈఏఎల్‌సీ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేసి సాఫ్ట్‌వేర్ వర్షన్‌ను సరిచేయాల్సి ఉంటుంది. ఈ అప్‌డేషన్ కొన్ని గంటల్లో పూర్తవుతుంది. హార్డ్‌వేర్ కూడా అప్డేట్ చేయాల్సివస్తే మాత్రం ప్రక్రియ ఆలస్యమవుతుందని ఎయిర్‌బస్ వెల్లడించింది.

**భారత్లో పరిస్థితి ఏంటి..?**

భారత్‌లో ఇండిగోవద్ద అత్యధిక ఏ320 మోడల్ విమానాలున్నాయి. ఎయిరిండియా, విస్తారావంటి ఎయిర్‌లైన్లు ఈ విమానాలను నిర్వహిస్తున్నాయి. ఇప్పటివరకు 300లకు పైగా విమానాలకు సాఫ్ట్‌వేర్ అప్డేట్ పూర్తయ్యిందని డీజీసీఏ వెల్లడించింది. ఆదివారం ఉదయంనాటికి అన్ని ప్రభావిత విమానాలకు అప్‌గ్రేడేషన్ పూర్తవుతుందని పేర్కొంది. తాజా సమస్యవల్ల ఎయిరిండియా, ఇండిగోలకు చెందిన పలు విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి.

# వాట్సాప్‌పై నిషేధం?

**- చర్యలకు సన్నద్ధమైన రష్యా**
**- చట్టాలకు అనుగుణంగా సర్వీసులు లేవని ఆరోపణ**




ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్‌ను నిషేధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు రష్యా వెల్లడించింది. తమ దేశంలోని చట్టాలకు అనుగుణంగా వాట్సప్ పనిచేయడం లేదని, నేరాలను అరికట్టడంలో సహకరించడం లేదని రష్యా ప్రభుత్వం ఆరోపించింది. చట్టాలకు అనుగుణంగా సర్వీసులు లేకపోతే సంపూర్ణ నిషేధం విధిస్తామని హెచ్చరించింది. వాట్సాప్‌కు ప్రత్యామ్నాయంగా యూజర్లు దేశీయ యాప్‌ను ఎంచుకోవాలని ప్రజలకు సూచించింది. ఈ విషయంపై వాట్సప్ మాతృసంస్థ మెటా స్పందిస్తూ.. యూజర్ల డేటా, కమ్యూనికేషన్‌ను సురక్షితంగా ఉంచే హక్కును ఉల్లంఘించేలా రష్యా చర్యలు తీసుకుంటుందని.. వాటిని తాము అడ్డుకుంటున్నందుకు మెసేజింగ్ యాప్‌పై నిషేధం విధించడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించింది. రష్యాలో అత్యంత ప్రజాదరణ పొందిన రెండు మెసేజింగ్ సేవలలో టెలిగ్రామ్, వాట్సాప్ ఉన్నాయి. దేశంలో ఉగ్రవాద, మోసపూరిత కార్యకలాపాలను పరిశీలించేందుకు వీలుగా ఈ మెసెంజర్ యాప్‌లు ప్రజల డేటాను ప్రభుత్వం యాక్సెస్ చేసేందుకు సహకరించాలని రష్యా ప్రభుత్వం కొంతకాలంగా పట్టుబడుతోంది. ఇందులో భాగంగా వాట్సాప్‌లో వినియోగదారులు కాల్స్ చేసుకోకుండా ఆగస్టులోనే నిషేధం విధించింది. ఎండ్-టు-ఎండ్ ఎన్క్రిప్షన్ ఆప్షన్ లేని దేశీయ మెసేజింగ్ యాప్ 'మాక్స్'కు మారాలని ప్రజలకు సూచించింది. అయితే ప్రజల హక్కులు కాలరాయడానికి, దేశంలోని ఉక్రెయిన్ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకోవడానికి పుతిన్ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటున్నట్టు నిపుణులు పేర్కొంటున్నారు.

# సంబంధాన్ని బంధంగా మారుస్తూ..

**- ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ మళ్లీ పెళ్లి**



ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మళ్లీ పెళ్లి చేసుకున్నారు. అదీ -62 ఏళ్ల వయసులో రిలేషన్ షిప్‌లోవున్న స్నేహితురాలితో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. క్లోజ్ ఫ్రెండ్ జోడీ హైడెన్‌ను ఆయన శనివారం వివాహం చేసుకోవడం ఆసక్తి రేకెత్తిస్తోంది. అయితే, ప్రధాని హోదాలో ఓ వ్యక్తి వివాహం చేసుకోవడం ఇదే తొలిసారి. కాన్‌బెర్రాలోని ఆంథోనీ అధికారిక నివాసం ది లాడ్జ్ తోటలో అత్యంత సన్నిహితుల మధ్య ప్రధాని పెళ్లి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆంథోనీ ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ.. తన జీవిత భాగస్వామి చేతిని పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేశారు. ఐదేళ్ల క్రితం మెల్బోర్న్‌లో జరిగిన ఓ వ్యాపార విందులో హైడెన్, ఆంథోనీలు తొలిసారి కలుసుకున్నారు. తర్వాతనుంచి రిలేషన్ షిప్‌లో ఉన్న వీరు.. తాజాగా పెళ్లితో ఒక్కటయ్యారు. గత కొన్నేళ్లుగా హైడెన్, ఆంథోనీలు పలు కార్యక్రమాలకు కలిసి హాజరవుతున్నారు. ఈ క్రమంలో వారి ఫొటోలు నెట్టింట సందడి చేశాయి. కాగా.. ఆంథోనీకి ఇది రెండో వివాహం. 2019లో ఆయన భార్యకు విడాకులిచ్చారు. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు.

# నేటి నుంచి వన్డే సమరం

**- టెస్టుల్లో పరాభవానికి బదులు తీర్చుకుంటారా?**
**- నేడు రాంచిలో భారత్-సౌతాఫ్రికా తొలి వన్డే**
**- తుది జట్టులో పంత్ ఉంటాడు: కెప్టెన్ రాహుల్**

25 సంవత్సరాల అనంతరం సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో టెస్టు సిరీస్‌ను 0-2 తేడాతో కోల్పోయిన భారత్ వన్డే సిరీస్‌లో సత్తా చాటి పోయిన పరువును కొంతమేరకైనా నిలబెట్టుకునేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 30 నుంచి (ఆదివారం) దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. జార్ఖండ్ రాజధాని రాంచి వేదికగా మొదటి వన్డే మ్యాచ్ జరగనుంది. స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి రాకతో టీమ్ ఇండియా బలంగా కనిపిస్తోంది. ఈ మ్యాచ్‌లో జట్టు కూర్పుపై కెప్టెన్ కేఎల్ రాహుల్ శనివారం మాట్లాడుతూ తుది జట్టులో వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ఖాయంగా ఉంటాడని స్పష్టం చేశాడు.




రిషబ్ పంత్ వన్డే మ్యాచ్ ఆడి ఏడాది దాటిపోయింది. గతేడాది శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో చివరగా ఈ వికెట్ కీపర్ బ్యాటర్ వన్డే బరిలో దిగాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 గెలిచిన భారత జట్టులోనూ పంత్‌కు స్థానం దక్కలేదు. అయితే, తాజాగా సొంతగడ్డపై సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు మాత్రం సెలక్టర్లు పంత్‌ను ఎంపిక చేశారు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో పంత్‌నే కెప్టెన్ చేస్తారని కూడా భావించగా.. జట్టు మేనేజ్‌మెంట్ మాత్రం కేఎల్ రాహుల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. రాహుల్ కెప్టెన్సీలో సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను రాంచీ వేదికగా భారత్ మొదలుపెట్టనుంది. సౌతాఫ్రికాతో తొలి వన్డేకు ముందు శనివారం మీడియాతో మాట్లాడిన రాహుల్.. రిషబ్ పంత్ స్పెషలిస్టు బ్యాటర్గా ఆడేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నాడు. తుదిజట్టులో అతడు తప్పక ఉంటాడు. అయితే, వికెట్ కీపర్‌గా తను ఉంటాడా.. లేదా నేనే ఆ బాధ్యతలు నిర్వర్తిస్తానా అనేది ఆదివారం తెలుస్తుందన్నాడు. కాగా రెండేళ్లుగా కేఎల్ రాహుల్ వన్డేల్లో టీమిండియా వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. అయితే, సౌతాఫ్రికాతో సిరీస్‌లో కెప్టెన్సీ బాధ్యతలు ఉన్నందున కీపర్‌గా అదనపు భారాన్ని అతడు పక్కనపెట్టే అవకాశం ఉంది.

**సౌతాఫ్రికాతో వన్డేలకు భారత జట్టు**

రోహిత్ శర్మ యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్, వికెట్ కీపర్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, అర్ష దీప్ సింగ్, ధ్రువ్ జారెల్

# క్రీజులో పాతుకుపోయే బ్యాటర్లు లేరు..



స్వదేశంలో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ 2-0 తేడాతో టెస్ట్ సిరీస్ కోల్పోయింది. దీంతో హెడ్ కోచ్ పదవిలో గౌతమ్ గంభీర్‌ని కొనసాగించాలా అనే విషయంలో, అలాగే స్పిన్ ఆడే విషయంలో భారత బ్యాటర్ల సమర్థతపై జోరుగా చర్చ నడుస్తోంది. టెస్ట్ క్రికెట్ నుంచి విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, అంతర్జాతీయ క్రికెట్ నుంచి రవిచంద్రన్ అశ్విన్ నిష్క్రమణ తర్వాత భారత జట్టు సంధి దశలో ఉంది. ప్రస్తుతం టీమిండియా సరైన మార్గంలో పయనిస్తోందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో.. భారత్‌ను 1983 వరల్డ్‌కప్ విజేతగా నిలిపిన అప్పటి జట్టు కెప్టెన్, క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ దీని మీద తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం మనం ఎక్కువగా టీ20లు, వన్డే మ్యాచ్‌లు ఆడుతున్నాం. దీంతో బ్యాటర్లకు.. బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌లపై బౌలర్లు సంధించే బంతులను ఎదుర్కొనే అవకాశాలు చాలా తక్కువగా వస్తున్నాయి. టెస్ట్‌ల్లో స్పిన్, పేస్‌కు అనుకూలించే బౌలింగ్ పిచ్‌లపై బ్యాటర్లు చాలా ఓపిక ప్రదర్శించాల్సి ఉంటుంది. అలాగే ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉండాలి. ప్రస్తుతం మన దగ్గర క్రీజులో పాతుకుపోయే బ్యాటర్లు లేరు. టెస్టుల్లో బ్యాటింగ్ అంటే క్రీజులో పాతుకుపోవడమే అని కపిల్ దేవ్ అన్నారు. స్పిన్, పేస్‌ను సమర్థంగా ఎదుర్కోవాలంటే ఎంతో నైపుణ్యం ఉండాలి. కానీ టర్న్, బౌన్స్ ఎక్కువగా ఉండే పిచ్‌లపై బ్యాటింగ్ చేయాలంటే చాలా కష్టం. అలాగే ఈ విషయంలో ఫుట్ వర్క్ అనేది చాలా కీలకపాత్ర పోషిస్తుందనే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరిచిపోకూడదు. అయితే రిషబ్ పంత్ విషయం మాత్రం వేరు. ఎందుకంటే అతడు సహజ సిద్ధమైన మ్యాచ్ విన్నర్. అతడిని డిఫెన్స్ ఆడమని మనం కోరలేం. ఎందుకంటే సిక్సులు, ఫోర్లతో విరుచుకుపడి ప్రత్యర్థి జట్టును కకావికలం చేయగల సమర్థుడు పంత్. అలాంటి నైపుణ్యమున్న అతడికి.. మనం నెమ్మదిగా ఆడి 100 బంతుల్లో 20 పరుగులు చేయమని చెప్పలేమని కపిల్ దేవ్ పేర్కొన్నారు. జట్టులో ప్రధాన బ్యాటర్లకు ఎఫెన్స్‌తో పాటు డిఫెన్స్ ఆడే సామర్థ్యం కూడా ఉంటేనే టెస్ట్‌ల్లో విజయాలు సాధ్యమని కపిల్ అన్నారు.

**3 పరుగులు చేస్తే విజయం..**

# హఠాత్తుగా మ్యాచ్ నిలిపేసిన అంపైర్లు

ఆస్ట్రేలియాలో జరుగుతున్న మహిళల బిగ్‌బాష్ లీగ్ (డబ్ల్యూబీబీఎల్ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. అంపైర్లు తీసుకున్న ఓ నిర్ణయం వివాదానికి కారణమైంది. శుక్రవారం అడిలైడ్ స్ట్రైక్స్, సిడ్నీ థండర్స్ తలపడ్డాయి. మొదట వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను అయిదు ఓవర్లకు కుదించారు. టాస్ గెలిచిన సిడ్నీ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. వారు ప్రత్యర్థులైన అడిలైడ్ జట్టును 45 పరుగులకు కట్టడి చేశారు.

ఈ నేపథ్యంలో 5 ఓవర్లలో 46 పరుగులు చేస్తే సిడ్నీ జట్టుదే విజయం. వారు 2.5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 43 పరుగులు చేశారు. కెప్టెన్ లిచీఫీల్డ్ 15 బంతుల్లో 38 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. మరోవైపు జార్జియా వోల్ అయిదు పరుగులతో క్రీజులో ఉంది. విజయానికి 13 బంతుల్లో కేవలం మూడు పరుగులు అవసరం. ఇంకా చేతిలో 10 వికెట్లు ఉన్నాయి. అయితే ఇలాంటి సమయంలో ఫీల్డ్ అంపైర్లు ఎలోయిస్ షెరిడాన్, స్టీఫెన్ డయోనిసియస్ ఇద్దరూ చర్చించుకుని వర్షం వల్ల ఆటను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ నిర్ణయాన్ని సిడ్నీ జట్టు అసలు జీర్ణించుకోలేకపోయింది. క్రీజులో ఉన్న బ్యాటర్లూ.. విస్మయానికి గురయ్యారు. కామెంటేటర్లు కూడా అంపైర్లు తీసుకున్న ఈ నిర్ణయాన్ని తప్పుపట్టారు. అయితే.. వర్షం గత 15 నిమిషాలుగా నిరంతరాయంగా కురుస్తున్నా.. ఆటను కొనసాగించిన అంపైర్లు సిడ్నీ జట్టు విజయానికి చేరువలోకి వచ్చినప్పుడు మ్యాచ్‌ను నిలిపివేశారని కామెంటేటర్లు తప్పుబట్టారు. అప్పటి వరకూ వర్షంలోనూ ఆడించి.. హఠాత్తుగా సిడ్నీ జట్టుకు విజయానికి కేవలం 3 పరుగులే అవసరమైన వేళ మాత్రం మ్యాచ్ను రద్దు చేసినట్లు ప్రకటించడం సరైన నిర్ణయం కాదని విమర్శించారు.

# పెళ్లంటే నిప్పుతో చెలగాటమే..

భారత్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఎంతటి టెన్షన్ మ్యాచులో అయినా సరే.. కూల్‌గా నిర్ణయాలు తీసుకుని జట్టును గెలిపించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అందుకే అతడిని అందరూ మిస్టర్ కూల్ అని పిలుస్తుంటారు. తన బ్యాట్, కీపింగ్‌తోనే కాకుండా.. తన హాస్య చతురతతోనూ అందరినీ ఆకట్టుకుంటాడు. ముఖ్యంగా పెళ్లి గురించి ఆయన పలు సందర్భాల్లో చేసిన ఫన్నీ కామెంట్స్ ఆయన ఫ్యాన్స్‌తో పాటు అందర్నీ కడుపుబ్బా నవ్వించాయి. తాజాగా ఓ వివాహ వేడుకలోనూ పెళ్లిపై ధోనీ చేసిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అలాగే అతడు వధూవరులకు కొన్ని సలహాలు, సూచనలు కూడా చేశాడు.

సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న వీడియోలో పెళ్లిపై ధోనీ చాలా సేపు మాట్లాడారు. 'వివాహం అనేది మంచిదే. ప్రస్తుతం మీరు వివాహం చేసుకునే హడావుడి(వరుడిని ఉద్దేశిస్తూ)లో ఉన్నారు. కొంతమంది నిప్పుతో చెలగాటమాడాలనుకుంటారు. పెళ్లి కొడుకు కూడా వారిలో ఒకరు' అని ధోనీ చమత్కరించాడు. దీంతో అక్కడున్నవారంతా ఒక్కసారిగా నవ్వారు. ఆ తర్వాత కూడా ధోనీ మాట్లాడుతూ.. నాకు ఈ విషయంలో మినహాయింపు ఉందని అనుకోకండి. నా భార్య కూడా ఇంతే. నాతో పాటు ఇక్కడ ఉన్న భర్తల అందరి పరిస్థితి కూడా ఇలానే ఉంది. నువ్వు వరల్డ్ కప్ గెలుచుకొచ్చావా అనేది ఇక్కడ అసలు మ్యాటరే కాదు.. అని ధోనీ అన్నాడు. దీంతో అక్కడున్నవారంతా మరోసారి నవ్వులు చిందించారు.

పెళ్లి గురించి ఫన్నీ స్పీచ్ ఇచ్చిన ధోనీ తర్వాత వధువుకు కూడా కొన్ని సలహాలు ఇచ్చాడు. 'భర్త కోపంగా ఉన్నప్పుడు, మీరు ఏమీ అనకండి. భర్తల కోపం 5 నిమిషాల్లో చల్లారిపోతుంది. వారికి ఎన్నో టెన్షన్లు ఉంటాయి. మీరే అర్థం చేసుకోవాలి. అలానే మీకు వివాహ శుభాకాంక్షలు' అని తెలిపాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో ఫుల్ గా వైరల్ అవుతోంది. అయితే ఈ వివాహ వేడుక ఎప్పుడు జరిగిందో మాత్రం తెలియలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.




# తిరిగి జాతీయ జట్టులోకి వస్తా..

150 కి.మీ. వేగంతో దూసుకొచ్చే బంతులు సంధించే ఉమ్రాన్ మాలిక్ కొంతకాలంగా జాతీయ జట్టులో చోటు దొరకటం లేదు. బౌలింగ్‌లో మంచి పేస్ ఉన్న అతడు భారత జట్టులో మాత్రం ప్లేస్ కోల్పోయాడు. ఉమ్రాన్ మాలిక్ టీమ్ ఇండియాకు ఆడి చాలా రోజులవుతోంది. ప్రస్తుతం అతడు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జమ్మూకశ్మీర్ తరపున ఆడుతున్నాడు. ఈ సందర్భంగా అతడు తన ఆశయాన్ని వెల్లడించాడు. కచ్చితంగా తిరిగి భారత జట్టులోకి వస్తానని అశాభావం వ్యక్తం చేశాడు. నేను ఇప్పుడు మెరుగైన ప్రదర్శనలు చేస్తున్నా. కచ్చితంగా తిరిగి భారత జట్టులోకి వస్తా అనే విశ్వాసం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం నేను మాత్రమే 150 కిలోమీటర్ల వేగంతో బంతులు సంధించగలను. స్లో బాల్స్ మీద కూడా కసరత్తు చేస్తున్నా. అలాగే యార్కర్లపై కూడా దృష్టి పెడుతున్నా. రెడ్ బాల్ క్రికెట్లో వీటిని ఆచరణలో పెడుతున్నా.. అని ఉమ్రాన్ మాలిక్ అన్నాడు. సెలక్టర్లు నన్ను ఎప్పుడు జాతీయజట్టులోకి తీసుకుంటారనేది వారిష్టం. నేను మాత్రం ఇప్పుడు బాగా రాణిస్తున్నా. మరో విషయం ఏంటంటే అందరూ 150 కి. మీ. వేగంతో బౌలింగ్ చేయలేరు. ఆ వేగంతో బౌలింగ్ చేయాలంటే ఎంతో ధైర్యం ఉండాలి. నేను గత అయిదేళ్లుగా ఇదే వేగంతో బంతులు సంధిస్తున్నా' అని ఉమ్రాన్ మాలిక్ పేర్కొన్నాడు. ఉమ్రాన్ మాలిక్ ఇప్పటివరకు 10 వన్డేలు, 8 టీ20ల్లో టీమ్ ఇండియా తరపున 24 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. 2023లో వెస్టిండీస్ టూర్ తర్వాత నుంచి అతడు జాతీయజట్టుకు ఎంపిక కావడం లేదు. ఐపీఎల్లో అతడు ఇప్పటివరకు 29 వికెట్లు తీసుకున్నాడు.

# బెల్లా బెల్లా అంటున్న రవితేజ



రవితేజ కథానాయకుడిగా కిశోర్ తిరుమల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి కథానాయికలు. ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే 'బెల్లా బెల్లా' అంటూ సాగే పాటను త్వరలో విడుదల చేయనున్నారు. శనివారం ఇందుకు సంబంధించిన ప్రోమోను చిత్ర బృందం పంచుకుంది. భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చిన పాటను నకాష్ అజీజ్, రోహిణి సొర్రాట్ ఆలపించారు.



# ఆంధ్రలో ఇంత అద్భుతముందా?

చుట్టూవున్న వన్య ప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని సినీ హీరో సాయి దుర్గా తేజ్ అన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో నవదీప్, సాయిదుర్గ తేజ్ సారథ్యంలో శ్రీకాంత్ మన్నెపురి 'డిస్కవర్ ఆంధ్ర డాక్యుమెంటరీని తెరకెక్కించారు. ఈ ప్రాజెక్టును పడాల సురేందర్ రెడ్డి, శ్రావ్య కూనం సంయుక్తంగా నిర్మించారు. ఈ డాక్యుమెంటరీ టైటిల్, గ్లింప్సును శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీమ్ మాట్లాడింది. 'ఆంధ్రాను ఇంత అద్భుతంగా చూపిస్తున్న శ్రీకాంత్‌కు థ్యాంక్స్. మన చుట్టూనే ఇన్ని అద్భుతాలు ఉన్నాయా? అని అందరూ ఆశ్చర్యపోతారు. 2020లో నాకు ఈ వైల్డ్ లైఫ్ గురించి ఎక్కువగా ఆలోచనలు వచ్చాయి. అందుకే 'గ్రీన్ పాస్' అనే ఎన్జీవోని స్నేహితుడితో కలిసి ప్రారంభించాను. బీచ్ క్లీన్ చేయడం, కోస్టల్ ఏరియాలోని జీవుల్ని, పక్షుల్ని రక్షించే ప్రయత్నం చేస్తున్నాం. మన చుట్టూవున్న ఈ వైల్డ్ లైఫ్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే. సంగీత దర్శకుడు మణిశర్మ ఈ ప్రాజెక్టుకి సపోర్ట్ చేయడం ఆనందంగా ఉంది' అని సాయి దుర్గా తేజ్ అన్నారు. శ్రీకాంత్ తీసిన డాక్యుమెంటరీని చూసి, ఇదంతా ఏపీలో తీసిందా? అని ఆశ్చర్యపోయానని నటుడు నవదీప్ అన్నారు. 'ఆంధ్రాలోని వైల్డ్ లైఫ్‌ను ప్రపంచానికి చూపించాలని తేజ్ చెప్పగానే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో మాట్లాడించి కావాల్సిన సహాయ సహకారాలన్ని అందేలా చేశారు. తెలుగు జాతి గర్వపడేలా మన ఆంధ్రాలోని అద్భుతాల్ని చూపించాలని శ్రీకాంత్ ఎన్నో ఏళ్లనుంచి కష్టపడ్డారు' అని అన్నారు. దర్శకుడు శ్రీకాంత్ మన్నెపురి మాట్లాడుతూ.. 'అటవీశాఖలో వాలంటీర్‌గా చేసిన తరువాత నాకు చాలా విషయాలు తెలిశాయి. మన ఆంధ్రలోనే ఎన్నో అద్భుతాలున్నాయి. మన దగ్గర ఉన్నవాటి గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నాను. ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్' అన్నారు.

# జీ ఖాతాకు చిరు ప్రాజెక్టు!



రాబోయే సంక్రాంతికి సిద్ధమవుతున్న సినిమాలన్నీ వేగాన్ని పెంచాయి. డిసెంబరు చివరినాటికి చిత్రీకరణలు పూర్తి చేసుకుని, కొత్త సంవత్సరంతో ప్రచార కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని భావిస్తున్నాయి. ఇందులో భాగంగా ఓటీటీ సహా అన్నీ డీల్స్‌ను పూర్తి చేసుకుంటున్నాయి. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మన శంకర వరప్రసాదుగారు'. నయనతార కథానాయిక. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో దర్శకుడు అనిల్ రావిపూడి ఈ చిత్ర షూటింగును పరుగులు పెట్టిస్తున్నారు. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో 'మన శంకర వరప్రసాద్ గారు ఓటీటీ రైట్స్ డీల్ పూర్తయినట్టు తెలుస్తోంది. శాటిలైట్ రైట్స్‌ను ప్రముఖ ఓటీటీ వేదిక జీ5, జీ నెట్వర్క్ సొంతం చేసుకున్నట్లుగా టాలీవుడ్ టాక్. అయితే, ఈ డీల్ ఎంత? నిజంగానే జీ గ్రూప్ ఈ హక్కుల్ని సొంతం చేసుకుందా? లేదా అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. గతంలో అనిల్ రావిపూడి, వెంకటేశ్‌ల 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్ర ఓటీటీ రైట్స్‌ను జీ నెట్‌వర్క్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజా చిత్రం విషయంలోనూ అదే బాటలో పయనించినట్లు తెలుస్తోంది.

### మీసాల పిల్ల రికార్డు వ్యూస్..

ఇక భీమ్స్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'మీసాల పిల్ల' పాట ఇప్పటికీ యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఇప్పటి వరకు ఈ సాంగును ఏకంగా 70 మిలియన్ల మందికిపైగా వీక్షించారు. డిసెంబరులో మరికొన్ని సర్‌ప్రైజ్‌లను చిత్ర బృందం ప్లాన్ చేసింది. ఈ మూవీనుంచి మరొక పాటను విడుదల చేసే అవకాశముంది. మరోవైపు ఈ మూవీలో అగ్ర కథానాయకుడు వెంకటేశ్ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఆయన టీమ్‌తో కలిశారు. చిరు, వెంకటేశ్ నేపథ్యంలో కొన్ని సన్నివేశాలను షూట్ చేశారు. తెరపై ఆయన కనిపించే సన్నివేశాలు సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని చిత్ర బృందం చెబుతోంది.

## యాక్షన్ షూట్‌లో
# పెద్ది బిజీ

రామ్ చరణ్ హీరోగా జాన్వీకపూర్ హీరోయిన్‌గా దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం "పెద్ది". భారీ అంచనాలు సెట్ చేసుకున్న సినిమానుంచి వచ్చినమొదటి సాంగ్ ఆల్రెడీ మ్యూజిక్ ఛార్ట్సును రూల్ చేస్తుంది. ఇక ఈ సినిమా తాజాగా భారీ సెట్‌లో ఫైట్ సీక్వెన్స్‌కు సిద్ధమైన ట్టు టాక్ వినిపి స్తోంది. మేకర్స్ ఓ గ్రాండ్ సెట్‌ని వేయగా అందులో రామ్ చరణ్‌పై ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌ని తెరకెక్కిస్తు న్నారట. మరి ఈ ఎపిసోడ్‌ని బాలీవుడ్ స్టంట్ మాస్టర్ షామ్ కౌశల్ (దంగల్ ఫేమ్) సారథ్యంలో తెరకెక్కిస్తుండగా.. ఈ ఫైట్‌లో ఓ సర్ప్రైజ్ కూడా ఉంది. ఫైట్ సీక్వెన్స్ రామ్‌చరణ్‌పై మాత్రమే కాదట, ఎపిసోడ్‌లో కన్నడ స్టార్ నటుడు శివరాజ్ కుమార్ కూడా ఉన్నారని సమాచారం. సో ఫ్యాన్స్‌కి ఈ ఎపిసోడ్ మాత్రం థియేటర్స్‌లో ఫీస్ట్‌గా నిలవబోతుందని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి రెహమాన్ సంగీతం అందించగా వృద్ధి సినిమాస్ నిర్మిస్తోంది. అలాగే వచ్చే ఏడాది మార్చ్ 27న పాన్ ఇండియా లెవెల్లో ఈ సినిమా రిలీజ్ కాబోతుంది.

# నేనే ఆ చరిత్ర.. నాదే ఆ చరిత్ర







తెలుగు సినిమాల్లో డైలాగ్స్ అంటే నందమూరి హీరోస్‌కి సెపరేట్ స్వాగ్ ఉంటుంది.అందులోనటసింహం బాలయ్య డైలాగ్స్ వేరే లెవెల్లో రీచ్ ఉంటాయి. తన డైలాగ్స్‌తోనే సాలిడ్ హిట్లు కొట్టిన హిస్టరీ బాలయ్యకు పెద్దదే. అందుకే దర్శకులు, డైలాగ్ రైటర్స్‌కి బాలయ్యకి డైలాగ్‌లు రాయడం కత్తి మీద సాములా ఫీలవుతారు. ఇలా ఇపుడు అఖండ–2లో కూడా బాలయ్య మాటల తూటాల్లా చాలానే పేలినట్టుమాసివ్ ట్రైలర్‌లో కనిపించాయి. అయితే అఖండ –2 ప్రీ ఈవెంట్‌లో–తన నెక్స్ట్ సినిమా 111వ ప్రాజెక్ట్ నుంచి ఓ పవర్ఫుల్ డైలాగ్‌ని బాలయ్య లీక్ చేయడం వైరల్‌గా మారింది.

ఈ సినిమాను దర్శకుడు మలినేని గోపీచంద్ తెరకెక్కిస్తున్నాడు. "చరిత్రలో చాలామందే ఉంటారు. కానీ సృష్టించిన చరిత్రను మరల మరల తిరగ రాసి సృష్టించే వాడు ఒక్కడే ఉంటాడు. నేనే ఆ చరిత్ర.. నాదే ఆ చరిత్ర" అంటూ బాలయ్య తనదైన బేస్ వాయిస్‌లో డైలాగ్ చెప్పడం క్రేజీగా మారింది. ఇలా తన తరువాతి ప్రాజెక్ట్‌నుంచి అనూహ్యంగా ఒక డైలాగ్‌ని బాలయ్య లీక్ చెయ్యడం క్రేజీగా మారింది. లీకైన డైలాగ్‌తో ప్రాజెక్ట్‌పై ఎక్స్‌పెక్టేషన్స్ పెరగడమే కాదు, ప్రాజెక్టు ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందోనన్న ఆసక్తి పెరుగుతుంది.

### అదిరిందయ్యా బాలయ్యా

బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కించిన చిత్రం 'అఖండ 2'.. డిసెంబరు 5న థియేటర్లకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను శుక్రవారం సాయంత్రం నిర్వహించిన చిత్ర బృందం.. మాసివ్ టీజర్ పేరిట సెకెండ్ టీజర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేసింది. 'చెడు ఎక్కడ జరిగినా దేవుడు ఏదోక రూపంలో ప్రత్యక్షమవుతాడు.. బీ బ్రేవ్' అంటూ బాలకృష్ణ చెప్పే డైలాగ్స్, యాక్షన్, విజువల్స్, నేపథ్య సంగీతం గూస్‌బంప్స్ నిస్తున్నాయి. టీజర్ చూసిన వాళ్లంతా.. అదిరిందయ్యా బాలయ్యా అంటున్నారు.




# భయపెట్టే 'గుడ్ బాయ్'

సాలిడ్ హారర్ థ్రిల్లర్ సినిమాలు అందించడంలో హాలీవుడ్ సినిమా ఎప్పుడూ ముందుంటుంది. ఆసక్తికర కాన్సెప్ట్‌లతో వస్తూ మంచి థ్రిల్స్‌ని పంచుతూ వచ్చే హాలీవుడ్ ఇండస్ట్రీనుంచి వచ్చిన లేటెస్ట్ చిత్రమే "గుడ్ బాయ్". ఒక పెంపుడు కుక్క ప్రధానంగా సాగే ఈ సాలిడ్ సూపర్ నాచురల్ థ్రిల్లర్ హాలీవుడ్‌లో ఇటీవల సాలిడ్ హిట్ కొట్టింది. ఒక ధైర్యవంతమైన కుక్కకి ఆత్మలు, దయ్యాలు కనపడడం.. అది వాటి బారినుంచి తన యజమాని కోసం ఎలా ఎదురొడ్డి నిలబడింది అనేది మంచి ట్రీట్మెంట్‌తో దర్శకుడు బెన్ లియోన్ బెర్గ్ తెరకెక్కించారు. ఇక ఈ సినిమా గత అక్టోబర్‌లో విడుదల కాగా ఫైనల్‌గా ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్‌కి వచ్చింది. మరి ఈ చిత్రాన్ని అమెజాన్ ప్రైమ్ వీడియో అలాగే బుక్ మై షోలో రెంటల్‌గా మాత్రమే తీసుకొచ్చారు. సో కొంత మొత్తం చెల్లించి ఈ సాలిడ్ హారర్ థ్రిల్లర్‌ని ప్రస్తుతానికి చూడొచ్చు. థియేటర్స్‌లో మిస్సైతే.. ఈ ఇంట్రెస్టింగ్ హారర్ డ్రామాని ఇప్పుడు ఓటీటీలో చిన్న ఖర్చుతో ఫ్యామిలీ మొత్తం చూడొచ్చు. డోంట్ మిస్. కానీ ఇది తెలుగులో అందుబాటులో లేకపోవడం అనేది ఒకింత బాధాకరం.